తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ | మంచిర్యాల

ప్రా॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్

మహబూబాబాద్

బుధవారం

3 సెప్టెంబర్ 2025

పేజీలు : 08


# కాళేశ్వరం పేరుతో కాంగ్రెస్ కుట్రలు

- కాళేశ్వరంపై సిబిఐ విచారణ కోటి ఎకరాలకు నీళ్లు ఇచ్చినందుకా?
- కాళేశ్వరం ప్రాజెక్టును ఎండబెట్టే కుతంత్రం
- గోదావరి జలాలను ఆంధ్రకు తరలించేందుకు బాబు మోడీ లతో కలిసి రేవంత్ రెడ్డి కుట్ర
- బీడు భూములను సస్యశ్యామలం చేసిన ఘనత కేసీఆర్‌దే..
- రైతులకు సకాలంలో యూరియా అందించాలి
- బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జీ బడే నాగజ్యోతి



**ములుగు ప్రతినిధి, సెప్టెంబర్ 02(జనంసాక్షి) :** కాళేశ్వరం పేరుతో కాంగ్రెస్ కుట్రలు చేస్తుందని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి ఆరోపించారు. ఈ మేరకు మంగళవారం రోజున బిఆర్ఎస్ నాయకులతో కలిసి పోస్ట్ ఆఫీస్ నుంచి ర్యాలీగా వెళ్లి జాతీయ రహదారిపై పెద్ద ఎత్తున ధర్నా రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ, కాళేశ్వరం విచారణ పేరుతో తెలంగాణ అస్తిత్వంపై చంద్రబాబు మోడీలతో కలిసి రేవంత్ రెడ్డి భారీ కుట్ర పన్నుతున్నారని అన్నారు. తెలంగాణ వరప్రదాయని కాళేశ్వరం ప్రాజెక్టును మూసేసి మన గోదావరి జలాలను ఆంధ్రకు తరలించే కుట్రలు చేస్తున్నారని ఆమె అన్నారు. కాళేశ్వరం విచారణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం సిబిఐ కి అప్పగించడం అంటే ప్రాజెక్టును పూర్తిగా ఎండబెట్టడమే. కాళేశ్వరం పేరుతో కాంగ్రెస్ కుట్రలు చేయడం తెలంగాణ సమాజాన్ని మోసం చేసినట్లు లేనని ఆమె పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు గుండెకాయని అలాంటి ప్రాజెక్టును కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. గతంలో ఎస్ ఎల్ బి సి టన్నెల్ కుప్పకూలినప్పుడు సుంకిసాలులో సైడ్ వాల్ కూలితే, కేంద్ర ప్రభుత్వం కనీసం స్పందించలేదని బడే నాగజ్యోతి గుర్తు చేశారు. పదేండ్ల ప్రగతి ప్రస్థానంలో రెండేళ్లుగా ప్రధాన ప్రతిపక్షంగా తెలంగాణ ఏకైక గొంతులో నిలుస్తున్న కేసీఆర్ టీఆర్ఎస్ పార్టీని అణిచివేసే కుట్రలు తెలంగాణ సమాజం తిప్పి కొట్టాలన్నారు. అదేవిధంగా ములుగు జిల్లాల్లో రైతులకు సకాలంలో యూరియా అందించాలని రైతులు ఇబ్బంది పడుతున్న కూడా నియోజకవర్గ ఎమ్మెల్యే, మంత్రి సీతక్క పట్టించుకోవడంలేదని ఆమె ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిందనీ దీనికి ప్రధాన కారణం సమ్మర్ లో వచ్చే యూరియా రాష్ట్ర ప్రభుత్వం సప్లై చేసుకోకపోగా ఇప్పుడు ఇబ్బందులు ఏర్పడ్డాయని దీనికి ప్రభుత్వం బాధ్యత వహించాలని అన్నారు. రైతులను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని గ్రామాలలో నిలదీయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి, వేములపల్లి బిక్షపతి, పోరిక విజయరామ్ నాయక్, పోమా నాయక్, భూక్య మురళి, కోగిల మహేష్, ఆకుతోట చంద్రమౌళి, గొర్రె సమ్మయ్య, గరిగే రఘు, బైకాని సాగర్, గండి కుమార్, కవ్వంపల్లి బాబు, మిగతా 11లో..



## కెసిఆర్ ఆనవాళ్లు చెరిపేయడం ఎవరితరం కాదు

### ప్రపంచం లోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కాళేశ్వరం

**ఖానాపూర్ రూరల్, సెప్టెంబర్ 2 (జనంసాక్షి) :** తెలంగాణ లో కెసిఆర్ ఆనవాళ్లు చేరిపేయడం ఏవరితరం కాదు అని ఖానాపూర్ బీ ఆర్ ఎస్ నాయకులు అన్నారు. మంగళవారం భాధనకుర్తి బ్రిడ్జిపై బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు మేరకు ఖానాపూర్ నియోజకవర్గ బుక్యా జాన్సన్ నాయక్ అదేశాను సారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రపంచం లోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కాళేశ్వరం అని అన్నారు. ఏడ్చే రైతుల కన్నీరు తుడిచిన ప్రాజెక్ట్ కాళేశ్వరం అని ప్రజల గుండెల్లో నిలిచిన కెసిఆర్ ను ఏవిధంగా నైనా బధనం చేయాలని కాళేశ్వరం పి సి ఘోష్ కమిషన్ పేరిట అసత్య ప్రచారాలు చేస్తున్నారు అని అన్నారు. పార్టీలకు అతీతంగా రైతులందరు కలిసి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి త్వరలో తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ నిరసన కార్యక్రమం భాధనకుర్తి బ్రిడ్జిపై చే పట్టడంతో వాహన రాక పోకలు నిలిచాయి. అక్కడి చేరుకున్న పోలీసు సిబ్బంది ఎస్సై రాహులు గైక్వాడ్ నిరసన విరమింపజేయలని చెప్పగా వారు వినక పోవడంతో స్వల్ప ఉధృత వాతావరణం ఏర్పడింది. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న పంటలకు ప్రతిపాదనలు ఇవ్వాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ప్రకృతి విపత్తుల కారణంగా దెబ్బతిన్న పనులకు, పంటలకు ప్రతిపాదనలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కోరారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టం ప్రతిపాదనలు తయారు చేయు అంశంపై రెవెన్యూ, పంచాయతి రాజ్, ఇరిగేషన్, వైద్య, విద్యా, ఆర్ అండ్ బి, మహిళా సంక్షేమ, తదితర శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ జాతీయ ప్రకృతి విపత్తుల నిర్వహణలో భాగంగా దెబ్బతిన్న పనుల మరమ్మతులు, పరిహారాన్ని అందజేయుటకు ప్రతిపాదనలు అందచేయాలని తెలిపారు. పారదర్శకంగా, వేగవంతంగా సహాయం చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిధుల వినియోగంపై సమయానుకూలంగా నివేదికలు సమర్పించాల్సిందిగా సూచించారు. అదేవిధంగా విపత్తు సమయంలో తక్షణ సహాయ చర్యలు, పునరావాస కార్యక్రమాలపై ప్రణాళికాబద్ధంగా పని చేయాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## డిజిటల్ జనరల్ క్రాఫ్ట్ ఎస్టిమేషన్ సర్వేను లోపాలు లేకుండా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్ రూరల్, సెప్టెంబర్ 2(జనం సాక్షి) :** జిల్లాలో నిర్వహిస్తున్న డిజిటల్ క్రాఫ్ట్ ఎస్టిమేషన్ సర్వేను ఎటువంటి లోపాలు లేకుండా అధికారులు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సర్వేపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. సర్వే ప్రక్రియలో ప్రతి అధికారి పూర్తి అవగాహనతో వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. పొరపాట్లు లేకుండా సర్వే చేయడం వల్ల పంట దిగుబడి రేట్ల అంచనాలు పారదర్శకంగా వెలువడతాయని తెలిపారు. ప్రస్తుతం కొన్ని రాష్ట్రాల్లో మాత్రమే ఈ డిజిటల్ సర్వే అమలులో ఉందని, దీని ద్వారా ఖచ్చితమైన పంట దిగుబడి వివరాలు లభిస్తాయన్నారు. మొత్తం 68 పంటలపై ఈ సర్వే నిర్వహించాలని, రైతుల సమస్యలను తెలుసుకొని వారికి సరైన అంచనాలు అందించడం ప్రధాన లక్ష్యం అని తెలిపారు. అలాగే, ఇటీవల కురిసిన వర్షాలు, వరదల కారణంగా రైతులు నష్టపోయిన పంటలకు నష్టపరిహారం అందేలా అధికారులు వెంటనే సర్వే చేసి, నివేదికలను సిద్ధం చేసి పంపాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రణాళిక అధికారి జీవరత్నం, వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతన్నల కష్టాలు

- క్యూలైన్లతో కిక్కిరిసిన సొసైటీ
- పరిస్థితి ఉద్రిక్తం పోలీసుల రంగ ప్రవేశం
- గణపురంలో ఒక్కో రైతుకు ఒక్కో బస్తా చొప్పున 400 బస్తాల పంపిణీ

వార్త మెయిన్ 12లో



## జనసంద్రంగ మారిన తాడిచర్ల పిఏసిఎస్ కార్యాలయ ఆవరణం

### రైతులు ఆందోళన చెందవద్దు: పాక్స్ చైర్మన్ ఇప్ప మొండయ్య



**మల్హర్, సెప్టెంబర్ 02 (జనం సాక్షి)**భూపాలపల్లి జిల్లా మలహర్ రావు మండల వ్యాప్తంగా వ్యవసాయ పనులు ఉపందుకున్న నేపథ్యంలో యూరియా అవసరం పెరిగింది.మంగళవారం రోజున తాడిచర్ల పిఏసిఎస్ కు 20 టన్నులు యూరియ వచ్చినట్లు తెలుసుకున్న రైతులు వివిధ గ్రామాల నుంచి రైతులు పెద్ద ఎత్తున తరలిరావడంతో తహసీల్దార్, వ్యవసాయ శాఖ అధికారులు పోలీస్ పహారా నడుమ ఒక్కో రైతుకు పట్టా పాస్ బుక్ పై కేవలం ఒక బస్తా యూరియ మాత్రమే పంపిణీ చేశారు.తమకు సరిపడ యూరియాను అందించడం లేదని మండల రైతులు వాపోయారు. ప్రభుత్వ వెంటనే యూరియా కొరత తీర్చాలని ప్రభుత్వానికి రైతలు మొరపెట్టుకొంటున్నారు.ఎవరు ఆందోళన చెందవద్దని రైతులందరికీ సరిపడా యూరియాను ప్రభుత్వం, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబుచొరవతోఅందరికీ యూరియా అందేలాచర్యలుతీసుకుంటామని చైర్మన్ తెలిపారు.

## మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశ సమీక్షా సమావేశం



**మరిపెడ సెప్టెంబర్ 2 జనం సాక్షి**మరిపెడ ప్రాథ మిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశ సమీక్షా సమావేశానికి మహబూ బాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నాగేశ్వరావు ముఖ్య అతిధి గా పాల్గొని డాక్టర్ నాగేశ్వరరావు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ప్రతి రోజు జరిగే కార్యక్రమాలపై సమీక్షా తీసుకొని డాక్టర్ నాగేశ్వరావు మాట్లాడుతూ ప్రతి గర్భిణీ ప్రభుత్వం దవాఖాన లో మొదటి మూడు నెలలో నమోదు అయ్యే విదంగా, ప్రభుత్వ దవాఖాన ప్రసవాలు జరిగే చూడాలని, ప్రతి బుధవారం మరియు శనివారం ల లో జరిగే పిల్లలకు ఇచ్చే వాక్సిన్ క్రమం తప్ప కుండా ఇచ్చి ప్రతిది ఆన్లైన్ అయ్యేల చూడాలన్నారు. అదేవిదంగా టీబి జబ్బు ఉన్నవారిని గుర్తించి క్రమం తప్పకుండా మందులు వాడేలా చూడాలన్నారు. ఆసంక్రిమిక వ్యాధులైన బిపి, షుగర్, ఉన్నవారికి మందులు అందజేయాలన్నారు, తెలంగాణ డైగ్నోస్టిక్ కి క్రమం తప్పకుండా రక్త నమూనాలు పంపాలన్నారు. అదేవిదంగా ప్రతి మంగళవారం, శుక్రవారం నాడు డ్రై డే పాటించాలన్నారు. సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమాలు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలనితెలియజేసారు. ఈ కార్యక్రమం లోవైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి, పల్లె దవాఖాన సిబ్బంది డాక్టర్ స్వామి,సిరి, సాయిశ్రీ, ఝాన్సీ, ఉపేంద్ర, సతీష్, సౌజన్య,అఖిల, తరణి,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కమల పీహెచ్ ఎన్ఓ మంగమ్మ,సూపెర్వైసోర్ కృష్ణ, ఆచార్యులు,సుదర్శన్, హెల్త్ అసిస్టెంట్ వీరయ్య, ఏ ఎన్ ఎం లు తదితరులు పాల్గొన్నారు..

## ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం

**కడెం: సెప్టెంబర్ 2 (జనం సాక్షి)** స్థానిక సంస్థల్లో వెనుకబడిన కులాలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తీసుకున్న చారిత్రకమైన నిర్ణయాలకు హర్షిస్తూ... తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మంత్రి శ్రీ జూపల్లి కృష్ణారావు, మరియు ఖానాపూర్ శాసనసభ సభ్యులు శ్రీ వెడ్మ బొజ్జు పటేల్ చిత్రపటాలకు కడెం మండల కేంద్రంలో మంగళవారం రోజున కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ భూషణ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు సతీష్ రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపి యావత్ బీసీ సమాజం కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటుందని దేశం లోనే ఏ ముఖ్యమంత్రి తీసుకోని చారిత్రాత్మక నిర్ణయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకోవడం శుభ పరిణామం అని అన్నారు .ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తుమ్మల మల్లేష్ యాదవ్, నిర్మల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు, తరి శంకర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, జిల్లా యూత్ కార్యదర్శి మల్లేష్ , ఖానాపూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడార్ల నరసయ్య యాదవ్, మాజీ సర్పంచులు బొడ్డు గంగన్న, లక్ష్మణ్, కడం టౌన్ మైనార్టీ అధ్యక్షులు బబ్లు, ఏఎంసీ డైరెక్టర్ యాదగిరి, ఆత్మ డైరెక్టర్ శేఖర్, సీనియర్ నాయకులు ధర్మయ్య, రాజన్న, ప్రతాప్,రఫీక్, నారాయణ మల్లయ్య, బ్రహ్మాచారి, సత్యం చారి, సౌధాని రాజన్న, గంగన్న, రమేష్, పాలకుర్తి కృష్ణ, శేఖర్, సత్యం, చింతల రాజన్న గంగాధర్ జడ రాజేశ్వర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రైతు బాంధవుడు డాక్టర్ వైయస్సార్

### ఏంఏసి చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి



**పరకాల, సెప్టెంబర్ 2 (జనం సాక్షి)**దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతిని పురస్కరించుకొని పరకాల పట్టణ కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి పరకాల మండల ఎస్సీ విభాగం అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు.ముఖ్య అతిథులుగా పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పరకాల మండలం అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి హాజరై వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతు రాజశేఖర్ రెడ్డి మరణించినా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉండిపోయారని,ఆనాడు పాదయాత్ర చేసి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారని తెలిపారు.వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలో పేద ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని వారు పేర్కొన్నారు. ఆరోగ్య శ్రీ ద్వారా లక్షలాది మంది కి ఊపిరి పోసిన మహానుబావుడని కొనియాడారు. జలయజ్ఞం, ఇందిరమ్మ ఇళ్ళు, ఉచిత కరెంటు,పేద విద్యార్థుల కోసం పీజు రీయింబర్స్ మెంట్, 108, 104 ఆరోగ్యశ్రీ పెన్షన్స్ 2/ రూపాయలకే కిలో బియ్యం లాంటి పథకాలు అమలు చేసిన ఘనత రాజశేఖర్ రెడ్డి దన్నారు. రైతులకు రుణమాఫీ చేసి వారి కళ్ళలో ఆనందం నింపిన రాజశేఖర్ రెడ్డిని ప్రజలు ఎప్పటికీ మరిచిపోరనిఅన్నారు.ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ సమన్వయ కమిటీ సభ్యులు చిన్నాల గొనాద్, దుబాసి వెంకటస్వామి, పసుల రమేష్, ఏంఏసి డైరెక్టర్ దాసరి బిక్షపతి, మాజీ సర్పంచ్ అల్లం రఘు నారాయణ, మాజీ ఎంపిటిసి పర్నెం మల్లారెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ లక్కం వసంత,కాంగ్రెస్ నాయకులు దావు పరమేశ్వర్, బొచ్చు మోహన్, హనుమకొండ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద శ్యామ్ ,బొచ్చు జెమిని, మడికొండ సంపత్, మడికొండ చెంగల్ రావు, బొచ్చు బాబు, దుప్పటి సదయ్య,,బొచ్చు రవి, బొచ్చు మహేందర్,ఎండి హాజీ,బొచ్చు శ్రీధర్ , బొచ్చు కొమురయ్య, ఏకు రవికుమార్ ,ఏకు సుధీర్ బాబు కొయ్యాడ రాజేష్, గోవింద సురేష్, రాజిరెడ్డి, బొచ్చు సంపత్, ఒంటేరు సదానందం, జూపాక కిషన్, మంద సురేష్ ,బొచ్చు దశకోటి, ఎండి రఫీక్ బొచ్చు ముచర్ల సంపత్, బొచ్చు కరుణాకర్ , కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సింగరేణిలో 55వ భద్రత పక్షోత్సవాలు

◆ ప్రథమ బహుమతి సాధించిన గ్రూప్ 2 అండర్ గ్రౌండ్ మైన్స్



**భూపాలపల్లి, సెప్టెంబర్ 2 (జనం సాక్షి):**సింగరేణిలో 55వ భద్రత పక్షోత్సవాలు భూపాలపల్లి ఏరియా కేటీకే 1 ఇంక్లైన్ గని నందు ఘనంగా నిర్వహించారు. సింగరేణి వ్యాప్తంగా 55 వ వార్షిక భద్రతా పక్షోత్సవాలు సందర్భంగా నిర్వహించిన పోటీలలో సింగరేణి వ్యాప్తంగా గ్రూప్ -2 అండర్ గ్రౌండ్ మైన్స్ లో ప్రథమ బహుమతి సాధించినందుకు గాను భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి కేటీకే 1 ఇంక్లైన్ ఉద్యోగులను అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిఎం మాట్లాడుతూ వరుసగా మూడు సంవత్సరాలు సేఫ్టీ లో బహుమతులు గెల్చుకోవడం చాలా అభినందనీయమని,ఈఅవార్డు సాధించినందుకు, మీ అందరితో మాట్లాడే అవకాశం కలిగినందుకు నాకు ఎంతో ఆనందంగా ఉందని, భద్రతా పట్ల మనం ప్రతి ఒక్కరూ తీసుకుంటున్న కట్టు దిట్టమైన చర్యలు మన సంస్థకు, ఉద్యోగులకు, మన కుటుంబానికి చాలా అవసరమని, భద్రతా ఏ ఒక్క వ్యక్తి లేదా విభాగానికి చెందినది కాదని , మొత్తం మన భవిష్యత్తుకు సంబంధించినదని,మన జీవితాలు, పనితనం, ప్రగతి భద్రతపై ఆధారపడి ఉంటాయన్నారు. గత సంవత్సరాల్లో మనం ఎన్నో సవాళ్ళను ఎదుర్కొని, అధిక కృషితో భద్రతా ప్రమాణాలు నిలబెట్టుకున్నాం.ఈ 55వ భద్రతా పక్షోత్సవాల విజయ వేడుక సందర్భంగా, భద్రతా అంశాలలో అగ్రగామిగా నిలిచిన ఉద్యోగులందరికీ అభినందనలు. మీరు చూపిస్తున్న భద్రతతో సాధించిన ఉత్పత్తిని, జాగ్రత్తలు, మరియు బాధ్యతలతోనే సంస్థ ప్రగతి సాధిస్తోంది. మీ ఈ కృషిని వచ్చే సంవత్సరం కూడా ఇలాగే కొనసాగించాలని ఆశిస్తున్నాను.భద్రతా పక్ష వేడుకలో బహుమతులు అందుకున్న ప్రతి ఉద్యోగి కి నా హృదయపూర్వక అభినందనలు. మీరు చూపించిన శ్రమ, నిబద్ధత, చైతన్యం సంస్థకు మార్గదర్శకాలు అవుతాయని అన్నారు. భద్రతా పక్షం కార్యక్రమాలు మనందరికి గుర్తు చేస్తున్నాయి- భద్రతా ప్రమాణాలు పాటించడం మనకు, మన కుటుంబానికి, సంస్థకు ఇది ఒక శ్రేయస్కర మార్గం. అందరం కలసి జాగ్రత్తగా, బాధ్యతగా, మరియు శ్రద్ధగా ముందుకు సాగాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం ఐ%డ%ఎం మాల ఎర్రన్న, కేటీకే వన్ గ్రూప్ ఏజెంట్ మాటూరి రవీందర్, ఏరియా పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, గని మేనేజర్ తిరుపతి , గ్రూప్ ఇంజనీర్ సారంగపాణి ,సి ఎం ఓ ఏ ఐ ప్రతినిధి ఎండి యాసీన్ , గని సంక్షేమ అధికారి, కిషోర్ ,సేఫ్టీ ఆఫీసర్ మనోజ్ కుమార్, పిట్ ఇంజనీర్ ప్రవీణ్, సర్వే అధికారి ఎస్ శ్రీనివాస్, ఏఐటీయూసీ బ్రాంచ్ సహాయ కార్యదర్శి శ్రీనివాస్, ఐ ఎన్ టి యు సి, నాయకులు బి శ్రీనివాస్ , పిట్ కార్యదర్శులు సదయ్య, సమ్మయ్య ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కు ఘన నివాళి

**పరకాల, సెప్టెంబర్ 2 (జనం సాక్షి)**పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి పాల్గొని వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు చిన్నల గునాథ్, ఒంటేరు రామ్మూర్తి, పోరండ్ల సంతోష్, మడికొండ సంపత్, మెరుగు శ్రీశైలం గౌడ్, పసుల రమేష్, దుబాసి వెంకటస్వామి, పాడి ప్రతాప్



రెడ్డి, సదానందం గౌడ్, బొచ్చు బాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 2(జనం సాక్షి):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి వేడుకలను ఘనంగా మంగళవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్ధన రమేష్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనహృదయ నేత పేద ప్రజల పెన్నిధి దివంగత మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహోన్నత నేత అని కొనియాడారు. ఆయన పాలన రామరాజ్యం తలపించెనని పేదల కోసం చివరి శ్వాస వరకు పరితపించిన నాయకుడని సంక్షేమమే ప్రధాన ఎజెండాగా కార్యకర్తలే సైనికులుగా కాంగ్రెస్ పార్టీయే ప్రాణంగా పని చేసిన గొప్ప నాయకుడు వైఎస్ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, జిల్లా కార్యదర్శి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకట్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మాజీ ఎంపిపి కేతిడి వీరా రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేష్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు కదుదూరి సంపత్ రెడ్డి, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు మహమ్మద్ అమీరొద్దీన్, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు భూక్య భాస్కర్, మండల ఉపాధ్యక్షులు గుగులోతు ఈర్య నాయక్, మండల కార్యదర్శిలు భూక్య మోహన్ నాయక్, చెవ్వ వెంకన్న, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ చీర అశోక్, మాజీ ఎంపీటీసీ రమ బాయ్ మైబు సింగ్ రాథోడ్, మాజీ సర్పంచ్ స్వామి నాయక్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు హనుమ నాయక్, దారవత్ రాములు, జోరు వీరయ్య, మెంతుల రమేష్, కుండె కుమారస్వామి, కంది నారాయణ రెడ్డి, తోట సూరయ్య, సుఖ్య, మురళి, యువజన కాంగ్రెస్ నాయకులు వనపర్తి శోభన్, తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తిలో ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు



పాలకుర్తి, సెప్టెంబర్ 02 (జనంసాక్షి) బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేద వర్గాల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను అందించిన మహానేత, కులాలకు. మతాలకు. పార్టీలక తీతంగా జనహృదయాల్లో స్థిరస్థాయిగా నిలిచిన జననేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి వేడుకలను పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి. టీపీసీసీ ఉపాధ్యక్షు రాలు నియోజకవర్గ ఇన్చార్జి. హనుమాన్ ఝాన్సీ రెడ్డి ల ఆదేశానుసారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామిఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంతో పాటు తీగారం గ్రామంలో వైయస్సార్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్ఆర్ చిత్రపటానికి. తీగారం గ్రామంలో వైఎస్ఆర్ విగ్రహానికి పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి అంకిత భావంతో పనిచేసిన మహానేత వైఎస్సార్, రైతు బంధు, పేదల పాలిట దేవుడు. ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, పేద విద్యార్థులకు ఫీజు రీయింబ ర్స్‌మెంట్ వంటి ఎన్నో సంక్షేమ పథకాలతో ఆయన కోట్లాది ప్రజల జీవితాలలో వెలుగులు నింపాడని కొనియాడారు. వైయస్సార్ లాంటి ప్రజానాయ కుడిని స్మరించు కోవడం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ధర్మమని పేర్కొన్నారు. వైఎస్సార్ అందించిన సేవలు ఎప్పటికీ మరవలేనివి. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ ప్రజల కోసం కృషి చేస్తామని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నా మని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కారు పోతుల పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టుపై కుట్రలకు వ్యతిరేకంగా ముల్కనూర్ లో బిఆర్ఎస్ రాస్తారోకో



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 2 (జనం సాక్షి)** కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టుపై చేస్తున్న కుట్రలకు తీవ్రంగా నిరసన వ్యక్తం చేస్తూ బిఆర్ఎస్ కార్యకర్తలు రహదారులపైకి దిగారు. భీమదేవరపల్లి మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే ఓడితల సతీష్ కుమార్ ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు మండల సురేందర్ ఆధ్వర్యంలో ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద మంగళవారం ధర్నా, రాస్తారోకో జరిగినది. ప్రాజెక్టును ఉద్దేశపూర్వకంగా అపప్రథకు గురి చేయడం ద్వారా రాష్ట్ర రైతుల భవిష్యత్తును కాంగ్రెస్ ప్రభుత్వం ప్రమాదంలోకి నెడుతోందని మండల సురేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర రైతులు యూరియా కోసం రాత్రింబవళ్లు క్యూల్లో నిలబడ్డా బస్తా దొరకని పరిస్థితి నెలకొంది. రైతుల కష్టాలను పట్టించుకోని ప్రభుత్వం, ఒకవైపు కాళేశ్వరాన్ని దెబ్బతీస్తూ, మరోవైపు ఎరువుల సమస్యతో రైతులనుఇబ్బందులకు గురి చేస్తోంది అని మండల అధ్యక్షుడు మండల సురేందర్ ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ రైతుల వెన్నంటే ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ రైతుల ఆస్తి అని, దానిని కాపాడటానికి పార్టీ ఎటువంటి త్యాగానికైనా సిద్ధమని ప్రకటించారు. ప్రభుత్వం తక్షణమే రైతుల సమస్యలు పరిష్కరించకపోతే, భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా మరింత పెద్ద ఉద్యమాలకు దిగుతాం అని హెచ్చరించారు. ధర్నా సందర్భంగా బిఆర్ఎస్ కార్యకర్తలు రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తూ కాళేశ్వరం మా హక్కు కాపాడాలి రైతు కోసం పోరాటం కొనసాగుతుంది కాంగ్రెస్ కుట్రల ఖండన వంటి నినాదాలతో ప్రాంతం మార్మోగించారు. రహదారిపై కూర్చున్నం దువల్లకొంతసేపు వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పోలీసులు అక్కడికి చేరుకుని జాగ్రత్తలు తీసుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వారువంగ రవీందర్, సంగ సంపత్, జక్కుల అనిత రమేష్, శనిగరపు సదానందం, అప్పని పద్మ బిక్షపతి, కండె సుధాకర్, ఎర్రబెల్లి తిరుపతి రావు, సల్పాల తిరుపతి, మాడుగుల అశోక్, ధర్నా శ్రీనివాస్, రాగం రమేష్, మేకల సమ్మయ్య, మాడిశెట్టి కుమారస్వామి, ఏనుగు సురేందర్ రెడ్డి, వేల్పుల రవీందర్, గద్ద కుమారస్వామి, బొల్లంపెల్లి సుకుమార్, గుతుపల సతీష్, గుడికందుల రాజు, ఎల్తూరి ప్రభాకర్, అంబాల చక్రపాణి, జక్కుల రాజు, గద్వాల పవన్, మోరె సంజీవ్, పోలు మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు కోసం అఖిలపక్షం ధర్నా



**నడికూడ, సెప్టెంబర్ 2 (జనం సాక్షి):** పరకాల నియోజకవర్గం నడికుడ మండలం కౌకొండ గ్రామానికి వచ్చే మూడు కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణం కోసం ఎమ్మెల్యే నిర్లక్ష్య వైఖరి పై ధర్మ సమాజ్ పార్టీ, భారతీయ జనతా పార్టీ, బహుజన్ సమాజ్ పార్టీ, లు కలిసి అఖిలపక్షంగా ఏర్పడి అంబాల పరకాల హైవే వెల్లంపల్లి క్రాస్ రోడ్డుపై మంగళవారం రోజున శాంతియుత నిరసన ధర్నా కార్యక్రమం చేపట్టారు. అనంతరం అఖిలపక్ష నాయకులు, ఇనుగాల దిలీప్, తోట రాజయ్య, మేకల విష్ణు లు మీడియాతో మాట్లాడుతూ కౌకొండ గ్రామనికి గత రెండు సంవత్సరాల క్రితం 2023 లో రోడ్డు నిర్మాణం కోసం పని ప్రారంభించి కంకర పోసి అర్ధాంతరంగా పని మధ్యలోనే బీటీ వేయకుండా ఆపేశారని, రోడ్డు పని పూర్తి చేయాలని అనేకసార్లు ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ లకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. అయినా ఎవ్వరు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల గ్రామంలో ఉన్న ప్రజలకి రోడ్డు ప్రమాదకరంగా మారి అనేకమంది గాయాల గాయాలపాలుఅవుతున్నారని అన్నారు. నష్టానికి కారణం స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కాబట్టి, వారికి ఎన్నిసార్లు చెప్పినా స్థానిక ఎమ్మెల్యే నిర్లక్ష్యానికి నిరసనగా కౌకొండా ప్రజల సమస్యను పరిష్కరించాలని హైవేపై ధర్నా చేయడం జరిగిందని తెలిపారు. త్వరగా రోడ్డు నిర్మాణం పూర్తి చేయకపోతే కౌకొండ గ్రామ ప్రజలందరు కలిసి పెద్ద ఎత్తున రిలే నిరాహార దీక్ష చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు చుక్క సూర్యం, మేకల కోమాల, గోల్కొండ నిఖిల్, ముక్కెర రాకేష్, విజయ్, శోభన్ రాజ్, అల్లే లింగయ్య, గోల్కొండ అభిలాష్, చుక్క రాజయ్య, జన్నారపు సాంబయ్య, చుక్క శంకర్, చుక్క బాలు, మేకల తేజ, గ్రామ ప్రజలు కోలేపాక రాజయ్య, మట్టెడ ప్రభాస్, మేకల విరాట్, చెన్నారపు తేజ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 2 (జనం సాక్షి):** బాధిత కుటుంబాలను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మంగళవారం పరామర్శిం చారు. చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన మండల మల్లయ్య ఇటీవల పాముకాటుకు గురై ఆస్పత్రిలో చికిత్స తీసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. అతన్ని పరామర్శించారు. జల్లి గ్రామానికి చెందిన పంచాయతీ కార్యదర్శి ముత్యాల రాజశేఖర్ తల్లి ముత్యాల మంకమ్మ మరణించగ ఆమె మృతదేహం పై పూలమాలవేసి నివాళులర్పించారు. అలాగే నాంపల్లి చిన్న నరసయ్య గత కొద్దిరోజుల క్రితం మరణించగా అతని కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఐదవ వార్డు మాజీ సభ్యులు మహమ్మద్ అక్బర్ పక్షవాతంతో బాధపడుతుండగా అతన్ని పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్నె వెంకన్న, మాజీ ఎంపీపీ జక్క అశోక్, మాజీ సర్పంచ్ కుండె మల్లయ్య, జిల్లా పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ రఫీ, కుసుమ నరేందర్, జున్నుతుల మహేందర్ రెడ్డి, ములుక సాంబయ్య, సాధు నర్సింగరావు, బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు మంచోజు మనోజ్ కుమార్, మూడు రమేష్, మాదాసి కుమారస్వామి, ఎడ్ల రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బాలికల పై జరిగే అక్రమాలను అరికట్టాలి



**రాయపర్తి, సెప్టెంబర్ 02 (జనంసాక్షి):** బాలికల పై జరిగే అక్రమాలను అరికట్టాలని ఏపీఎం రవీందర్ అన్నారు. మండలంలోని స్వర్ణ భారతి మండల సమాఖ్య కార్యాలయంలో ఏపీఎం రవీందర్ ఆధ్వర్యంలో స్నేహ మండల స్థాయి సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏపీఎం మాట్లాడుతూ బాలికల పై జరిగే అక్రమాలు, సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, బాల కార్మికుల, టెక్నాలజీతో జరిగే అక్రమాలు పై అవగాహన కల్పించారు. 15 నుండి 18 సంవత్సరాల వయస్సు గల బాలికలు బాలికల సంఘం ఏర్పాటు చేసుకోవడంవల్ల బాలికల పై జరిగే అక్రమాలను అరికట్టే విధంగా తోడ్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ, ఎఎస్సై, ఐసీడీఎస్ సూపర్వైజర్స్, కమ్యూనిటీ కోఆర్డినేటర్స్, మండల సమాఖ్య పాలకవర్గం అధ్యక్షురాలు నీరజ, కార్యదర్శి ప్రణిత, కోశాధికారి రేష్మా, సీసీలు స్వామి, యాదగిరి, సుధాకర్, సమ్మయ్య, పావని, అకౌంటెంట్ శైలజ, ఆపరేటర్ శారద తదితరులు పాల్గొన్నారు.

## లయ వాయిద్యంలో జిల్లా ద్వితీయ బహుమతి పొందిన విద్యార్థి అంజి



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 2(జనం సాక్షి):** వరంగల్ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జెఎస్ఎమ్ పాఠశాలలో జరిగిన జిల్లాస్థాయి కళా ఉత్సవం పోటీలలోమండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి మంద అంజి లయవాయిద్యం (డప్పు వాయిద్యం)లో ద్వితీయ బహుమతి సాధించినట్లు హెచ్ఎం తేజావత్ జయ మంగళవారం తెలిపారు.
చెన్నారావుపేట మండలంలో ప్రథమ స్థానం పొంది వరంగల్ జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి పొందిన అంజి ని, గైడ్ టీచర్ గా వ్యవహరించిన వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్నను హెచ్ఎం జయతో పాటు ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా హెచ్ఎం జయ మాట్లాడుతూ నిన్న జరిగిన వరంగల్ జిల్లా స్థాయి కళా ఉత్సవం పోటీలో జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు, ఏఎంఓ సుజన్ తేజ, కార్యక్రమ నిర్వాహకులు సిహెచ్ నాగేశ్వరరావుల చేతుల మీదుగా ప్రశంసా పత్రము, మెమెంటో అందుకున్నట్లు తెలిపారు. ఉప్పరపల్లి విద్యార్థులు విద్యతో పాటు కళా రంగంలో కూడా విజయం సాధించడం పై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీత, రాగి శశిధర్, కె. సంతోష్ కుమార్, పిన్నింటి బాలాజీ రావు, ఉదయ్ కుమార్, ఎల్. మొగిలి, సిహెచ్. మాధవి, జి. సుందర్, కె.మాధవి, వర్దెల్లి సతీష్ కుమార్, రమాదేవి, హంస రామకృష్ణ, క్రాఫ్ట్ టీచర్ ఇందిర, తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ సేవలు మరువలేనివి

## వైఎస్సార్ 16వ వర్ధంతి వేడుకల్లో ఎమ్మెల్యే జీఎస్సార్



**చిట్యాల సెప్టెంబర్ 2 (జనంసాక్షి)** దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలు మరువలేనివని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు గూట్ల తిరుపతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ వర్ధంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పాల్గొని, వైఎస్ఆర్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసే ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని తెలిపారు. సంక్షేమానికి కొత్త భాష్యం చెబుతూ అభివృద్ధిని పరుగులు పెట్టించారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేని సమయంలో మండుటెండలను సైతం లెక్కచేయకుండా చేవేళ్ల నుంచి ఇచ్ఛాపురం వరకు ప్రజా ప్రస్థానం పేరిట పాదయాత్ర చేపట్టి, కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొచ్చిన ఘనత వైఎస్ఆర్ కే దక్కుతుందన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి విద్యార్థి దశ నుంచే రాజకీయాలవైపు అడుగులు వేశారని, ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో కింది స్థాయి నుంచి సీఎం వరకు అనేక పదవులను చేపట్టారని ఎమ్మెల్యే గుర్తుచేశారు. ఆయన ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ముఖిరాల మధువంశ్రీకృష్ణ ,దొడ్డి కిష్టయ్య, చిలుకల రాయకొమురు, గడ్డం కొమురయ్య, అల్లకొండ కుమార్, పలువురు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆత్మహత్య వద్దు బతకడమే ముద్దు



**జైనథ్ జనం సాక్షి సెప్టెంబర్ 2**జైనథ్ మండల కేంద్రంలోని లక్ష్మీపూర్ గ్రామంలో ఆరోగ్య పాఠశాల లో భాగంగా ఆత్మహత్యలకు బతకడమే ముద్దు అనే కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థిని విద్యార్థులతో లక్ష్మీపూర్ గ్రామంలో ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టి గ్రామంలో యువకులను గ్రామ ప్రజలను చైతన్య పరిస్థితి కరపత్రాలను పంపిణీ చేశారు ఈ ర్యాలీ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మాజీ ఎంపీటీసీలు మాజీ ఉపసర్పంచ్ మాజీ చైర్మన్ గ్రామ ప్రజలు ఈ ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గ్రామాల్లో నూతన కాంగ్రెస్ గ్రామ కమిటీల ఎన్నిక

## కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్దన రమేష్



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 2(జనం సాక్షి):** మండలంలోని పలు గ్రామాల్లో నూతన కాంగ్రెస్ గ్రామ కమిటీలను ఎన్నుకున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్దన రమేష్ తెలిపారు. మండలంలోని గొల్లబామ తండా, సూర్య పేట తండా, గొల్లపెల్లి గ్రామాల్లో నూతన గ్రామ కమిటీ ఎన్నికలను నిర్వహించి స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చెన్నారావుపేట మండలంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసే విధంగా ప్రతి కార్యకర్త పని చేయాలని సూచించారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు గొల్ల భామ తండా అధ్యక్షుడిగా బాణోత్ బాలు నాయక్, సూర్యాపేట తండా అధ్యక్షుడిగా దారావత్ భద్రు, గొల్లపెల్లి గ్రామ అధ్యక్షుడిగా ఈరగాని అశోక్ లను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, జిల్లా కార్యదర్శి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకట్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మాజీ ఎంపిపి కేతిడి వీరా రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేష్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు సంపత్ రెడ్డి, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు మహమ్మద్ అమీరొద్దీన్, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు భూక్య భాస్కర్, మండల ఉపాధ్యక్షులు ఈర్య నాయక్, మండల కార్యదర్శిలు భూక్య మోహన్ నాయక్, చెవ్వ వెంకన్న, మార్కెట్ డైరెక్టర్ చీర అశోక్, మాజీ ఎంపీటీసీ రమ బాయ్ మైబు సింగ్ రాథోడ్, మాజీ సర్పంచ్ లు కిషన్ నాయక్, స్వామి నాయక్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, మాజీ ఎంపీటీసీ భద్రు నాయక్, హనుమ నాయక్, బాలు నాయక్, సతీష్, దారవత్ రాములు, రాంచందర్, అమ్మి రఘు, జోరు వీరయ్య, మెంతుల రమేష్, కుండె కుమారస్వామి, కంది నారాయణ రెడ్డి, తోట రాము, బాబు, బట్టమేకల అశోక్, సూరయ్య, సుక్య, మురళి, యువజన కాంగ్రెస్ నాయకులు వనపర్తి శోభన్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టంతో కాకుండా, ఇష్టంతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలి



**చిట్యాల సెప్టెంబర్ 2 (జనంసాక్షి)** విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, కళాశాల వసతి గృహాన్ని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులను పరిశీలించి, విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా పాఠశాల గ్రౌండ్లో వర్షపు నీరు నిలుస్తుందని, విద్యార్థుల వసతి గృహంలో వేడినీళ్ల కొరకు గీజర్, దోబీ ఘాట్ కావాలని అడగ్గా, వెంటనే ఎమ్మెల్యే సంబంధిత శాఖ ఏఈ జీవన్ కుమార్ కు ఫోన్ చేసి అట్టి పనులకు అవసరమైన ఎస్టిమేట్స్ తయారు చేయాలని కోరారు. వీలైనంత త్వరగా అట్టి పనులను ప్రారంభించి, పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థులకు పెడుతున్న భోజనం బాగుందని ఎమ్మెల్యే సంతృప్తి వ్యక్తం చేశారు. పప్పు కూర, సొరకాయ కూర, చారు, పెరుగు అన్నీ కూడా బాగున్నాయన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వసతి గృహాల్లో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు భోజనాన్ని అందించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. విద్యార్థులకు మెస్ చార్జీలతో పాటు కాస్మోటిక్ ఛార్జీలను కూడా పెంచినట్లు ఎమ్మెల్యే గుర్తుచేశారు. విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనా రాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి ,జిల్లా ప్రధాన కార్యదర్శి ముఖిరాల మధు వంశీకృష్ణ, దొడ్డికిష్టయ్య, ప్రిన్సిపాల్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పరపల్లి పాఠశాల విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 2 (జనం సాక్షి):** మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9, 10వ తరగతికి చెందిన 47మంది విద్యార్థులకు ఫిజికల్ సైన్స్ మెటీరియల్ ను ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయుడు పిన్నింటి బాలాజీ రావు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం తేజావత్ జయ మాట్లాడుతూ విద్యార్థులకు ఉపయోగకరమైన సైన్స్ మెటీరియల్ అందించడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో మంచి ర్యాంకులు సాధించేలా ఇచ్చిన స్టడీ మెటీరియల్ ప్రేరణ కలిగిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా బాలాజీ రావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవాలని పుస్తక పఠనంతోనే విజయం సాధించవచ్చన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా, ఇంజనీర్లుగా, దేశానికి సేవ చేసే గొప్ప వ్యక్తులుగా ఎదగాలని సూచించారు. ఇవ్వబడిన మెటీరియల్ ను ఉపయోగించుకొని రాబోయే పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించాలని విద్యార్థులను కోరారు.



## మండల కేంద్రంలో ఘనంగా వై ఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి

**దస్తూరాబాద్, సెప్టెంబరు 2 (జనంసాక్షి) :** మాజీ ముఖ్యమంత్రి దివంగత వై ఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి మండల కాంగ్రెస్ శనాయకుల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దుర్గం మల్లేష్ మాట్లాడుతూ ఆయన చేసిన సేవలు ఉమ్మడి రాష్ట్రంలో ఎన్నటికీ మరువలేనివని అన్నారు. జనాల హృదయంలో చెరగని ముద్ర వేసుకున్న ఘనత ఆయనదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుండ నరేష్, పీఏసీఎస్ చైర్మన్ రమేష్ రావ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం పై సిబిఐ విచారణ కు వ్యతిరేకగా మండల కేంద్రంలో బిఆర్ఎస్ నిరాశన



**పర్వతగిరి సెప్టెంబర్ 2 :(జనం సాక్షి )**మండల కేంద్రంలో జరిగిన నిరసన బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు మరియు మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశానుసారం పర్వతగిరి మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో భారీగా ధర్నా కీ దిగిన మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు కెసిఆర్ పై సిబిఐ అక్రమ కేసును ఖండిస్తూ పర్వతగిరి మండల కేంద్రంలో రాస్తారోకో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగిందిబీఆర్ఎస్ పర్వతగిరి మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు మరియు సొసైటీ చైర్మన్ లియం. మనోజ్ గౌడ్లి మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టుతో కమిషన్ పేరుతో కేసీఆర్ పై బురద చల్లే ప్రయత్నం కాంగ్రెస్ చేస్తోందని కేంద్రంలో రాహుల్ గాంధీ సిబిఐ మోడీ చేతిలో ఉంది అంటుంటే తెలంగాణలో రేవంత్ రెడ్డి సిబిఐ కి కాళేశ్వరం అప్పుజెప్పడం అనేది ఒక పెద్ద నాటక వ్యవహారం చంద్రబాబు ద్వారా జరుగుతుందని, కాళేశ్వరం మొత్తం 94 వేల కోట్ల ఖర్చు అయితే ఒక లక్ష కోట్లు అవినీతి అనటానికి కాంగ్రెస్ నాయకులకు సిగ్గుండాలి అని, మేడిగడ్డకు సుమారుగా 150 నుండి 200 కోట్ల రిపేరు ఖర్చు అవుతుందని అది కూడా మేడిగడ్డ నిర్మించిన కంపెనీ నే భారీస్తుందని చెప్పిన ఎందుకు రిపేరు చేయలేదు...? అసెంబ్లీలో మా టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు అడిగిన ఏ ఒక ప్రశ్నకు అయినా సరిగా సమాధానం చెప్పలేక సిబిఐ కి అప్పుజెప్పారు..! ఘోస్ కమిషన్ కూడా చెప్పింది రిపేర్ చేయాలి అని, మ్యారేజ్ రిపేరు చేస్తే మిగతా ప్రాజెక్టు అంతా ఓకే అని కదా అర్థం తెలంగాణ తెచ్చుకుందే నీళ్ల కోసం ఇప్పుడు అదే నీళ్లు ఆంధ్రకి తరలిస్తూ మనం బోసపడే రోజులు కాంగ్రెస్ ప్రభుత్వం తెస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో పర్వతగిరి సొసైటీ చైర్మన్ యం. మనోజ్ గౌడ్,మాజీ ఏఎంసీ చైర్మన్ లిఏడుదొడ్ల జితేందర్ రెడ్డి మాజీ జడ్పీటీసీ సునవత్ పంతులు మాజీ ఏఎంసీ డైరెక్టర్ యుగేందర్ రావు మాజీ జిల్లా రైతుబంధు సభ్యులు చింతపట్ల సోమేశ్వరరావు స్థానిక ఎంపీటీసీ మాదుగుల రాజ మాజీ మండల రైతు బంధు కోఆర్డినేటర్ చిన్నపాక శ్రీనివాస్ మాజీ ఎంపీటీసీ కరిమీల మోహన్ రావు, మాజీ సర్పంచ్ లు, గోనే సంపత్ ఏర్పుల శ్రీనివాస్,సంపెల్లి పరమేశ్వర్ రావు,అమడగాని రాజు యాదవ్, బానోత్ వెంకన్న ,,గొప్పగాని రాజు,మండల ఉపఅధ్యక్షులు చింతల శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షులు బూర శ్యామ్ గౌడ్,మండల నాయకులు ధర్నోజ్ దేవేందర్ చారి, చిన్న మాధవ రావు, జాటోత్ బద్రు, రంగు కుమార్ గౌడ్,జీడీ గట్టయ్య,చిరుత విజయ్,మండల మహిళా అధ్యక్షురాలు బరిగేల విజయ, శనిగారపు శశిరేఖ, నాయకులు బోట్ల భాస్కర్, దబ్బేట నరేష్, దొమ్మటి రాజు, రాపాక రాజశేఖర్, బోట్ల శ్రీకాంత్ చిన్నపెల్లి అజయ్ మరియు మండల సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు యూత్ అండ్ సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం-ఆడే గజేందర్



**నెరడిగొండ సెప్టెం బర్ 2(జనం సాక్షి) :**కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని ,బిసి సంఘానికి ప్రహరీ గోడ మరియు సంఘ భవనం వద్ద బోర్ వేశాను,ఇంకను షెడ్డు సీసీ రోడ్డు కూడా త్వంలో మంజూరు చేస్తానాని ఆడే గజేందర్ అన్నారు.మంగళవారం రోజున తేజాపూర్ బిసి సంఘ నాయకులు ఆడే గజేందర్ ని మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.ఒక్కొకటిగా సమస్యల పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని తెలిపారు.గత 10 సంవత్సరాలుగా లేని అభివృద్ధి కేవలం 20 నెలల్లో అవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిసి సంఘ సభ్యులు వంజరి మల్లేష్,చాకలి రమేష్ సంతోష్ చాకలి గంగయ్య ఓయలు అర్జున్ వంజరి బుచ్చన్న కుర్మా మల్లేష్ తెనుగు విలాస్ వడ్ల కిష్టయ్య వంజరి మహదూ తీగల విలాస్ శేఖర్ శ్రీనివాస్ వంజరి పోతన్న చాకలి శ్రీనివాస్ లచ్చన్న కమ్మరి కిష్టయ్య మౌలానా తదితరులు ఉన్నారు.

## ఆవోపా ఆధ్వర్యంలో మెరిట్ విద్యార్థులకు సత్కారం



**పరకాల, సెప్టెంబర్ 2 (జనం సాక్షి):** పరకాల ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ ఆవోపా అసోసియేషన్ ఆధ్వర్యంలో పరకాల మండల స్థాయిలో ఎస్ ఎస్ సి, ఇంటర్, డిగ్రీ వివిధ కేటగిరీలలో అత్యధిక మార్కులు పొందిన 15 మంది విద్యార్థులకు మండలంలోని ఐఐటి సాధించిన విద్యార్థికి గోల్డ్ మెడల్స్ బహుకరించి సత్కరించారు. పరకాల మండలంలోని ఆర్యవైశ్య 15 మంది విద్యార్థులకు స్కాలర్షిప్లను మంజూరు చేశారు. గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో అవోపా అధ్యక్షుడు ఎల్లంకి బిక్షపతి, గౌరవ అధ్యక్షుడు డాక్టర్ నాగ బండి విద్యాసాగర్, ఫర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గందె వెంకన్న, అవోపా సభ్యులు,ఆర్యవైశ్య యువజన సంఘం విద్యార్థులు, వైశ్యులు పాల్గొన్నారు.

## పరకాల ఊచకోత అమరులను స్మరించిన బీజేపీ నాయకులు



**పరకాల, సెప్టెంబర్ 2 (జనం సాక్షి):**రజాకార్ల కాల్పుల్లో అమరులైన వీరులను స్మరించు కుంటూ మంగళవారం రోజున పరకాల అమరధామంలో నివాళులర్పించిన బీజేపీ రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి,బీజేపీ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. పెసరు విజయ చందర్ రెడ్డి, కచం గురు ప్రసాద్ ,గుజ్జ సత్యనారాయణ రావు హాజరై అమరులకు పూలమాలలు వేసినివాళులర్పించారు. ఈ సందర్భంగా కాళీ ప్రసాద్ రావు గారు మాట్లాడుతూ పరకాల ఊచకోతలో అమరులైన వీరుల త్యాగం తెలంగాణ విమోచన చరిత్రలో స్వర్ణాక్షరాలతో లిఖించబడిందని పేర్కొన్నారు.తెలంగాణ ప్రజలకు నిజమైన స్వేచ్ఛను తీసుకొచ్చింది వీరి త్యాగమేనని, వీరుల స్ఫూర్తి భవిష్యత్ తరాలకిమార్గదర్శకమని అన్నారు.అమరుల స్మారక స్థలాన్ని అభివృద్ధి చేసి, యువతకు చరిత్రను తెలియజేయడానికి మరింత కృషి అవసరమని సూచించారు. స్వతంత్ర భారతదేశంలో తెలంగాణ సాధించిన ఈ విముక్తి పోరాటాన్ని ప్రతి సంవత్సరం ఘనంగా జరుపుకోవాలి అని పిలుపునిచ్చారు. పరకాల ఊచకోతలో ప్రాణత్యాగం చేసిన అమరుల త్యాగం శాశ్వతంగా నిలుస్తుందని నాయకులు గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్, రూరల్ మండలం అధ్యక్షులు కాసగాని రాజ్ కుమార్, దేవునూరి మేఘనాథ్, సంద్ర మధు, ఎర్రం రామన్న, సంఘ పురుషోత్తం, స్థానిక నాయకులు బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ములుగు ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు

## గెలుపొందిన వారికి మెమొంటోల బహుకరణ



**ములుగు,సెప్టెంబర్ 02(జనం సాక్షి):**ములుగు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ములుగు బాలుర హైస్కూల్,జడ్పీ బాలుర హైస్కూల్,జడ్పీ బాలికల హై స్కూల్ విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ అంశంపై వ్యాస రచన పోటీలు నిర్వహించారు.ఒక్కొక్క పాఠశాల నుండి గెలుపొందిన ముగ్గురు విద్యార్థినీ విద్యార్థులను ఎంపిక చేసి ప్రథమ,, ద్వితీయ,తృతీయ మొమెంటోలతో పాటు ప్రశంసాపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమానికి జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పుష్ప హాజరై విద్యార్థినీ విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అంటే మన చుట్టూ ఉండే పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, మన ఇండ్లలో చెట్లను నాటుకోవాలని, ప్లాస్టిక్ ను వాడకూడదని అన్నారు.పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ అవగాహన కోసం ములుగు లయన్స్ క్లబ్ వారు మంచి కార్యక్రమం చేశారని అభినందించారు.ఈ కార్యక్రమంలో ములుగు లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ జగన్,లయన్ ఉదయ్ తో పాటు పాఠశాలల ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బిల్లా శివాని రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హైజెనిక్ వాటర్ క్యాన్ల పంపిణీ

**రాయపర్తి,సెప్టెంబర్ 02(జనంసాక్షి):**బిల్లా శివాని రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు ట్రస్ట్ చైర్మన్ బిల్లా సుధీర్ రెడ్డి మండలంలోని ఆశావర్కర్లు,హెల్త్ సబ్ సెంటర్స్ కు కలిపి 60 హైజెనిక్ మినరల్ వాటర్ క్యాన్లను అందజేశారు.ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ బిల్లా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ బిల్లా శివాని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత 10 సంవత్సరాలుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్ర మంలో మండల ముఖ్య నాయకులు ఆకుల సురేందర్ రావు,ఎండీ నయీమ్, డాక్టర్.జూనీద్ ఖాన్,తదితరులు పాల్గొన్నారు.





## వైఎస్సార్‌కు నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

**శాయంపేట, సెప్టెంబర్ 2 (జనం సాక్షి)** శాయంపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోమాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా మండల ఉపాధ్యక్షుడు మారపెల్లి కట్టయ్య ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ హయాంలో నిరుపేదలకోసం ప్రవేశ పెట్టిన పథకాలను గుర్తు చేసుకుని, పథకాల రూపంలో ఎప్పటికీ రాజశేఖర్ రెడ్డి సజీవంగా ఉంటారని కొనియాడారు. ఈ కార్యక్ర మంలో నాయకులు చింతల రవిపాల్, నాగులగాని వీరన్న, నర్సింహ, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన బిఆర్ఎస్ మండల నాయకులు

**పర్వతగిరి సెప్టెంబర్ 02 :(జనం సాక్షి)**పర్వతగిరి మండలం కల్లెడ గ్రామానికి చెందిన ముదురుకోల్ల హనుమమ్మలి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఇటీవల ద్విచక్ర వాహనం పై నుంచి ప్రమాదానికి గురైన పిట్టల రాజు ముదిరాజ్‌లి మరియు కాలు ఆపరేషన్ జరిగి నడవలేని స్థితిలో ఉన్న లిపిండి సూరయ్యలి ను పరామర్శించిన. పర్వతగిరి మండల పార్టీ అధ్యక్షుడు లిఎర్రబెల్లి రాజేశ్వరరావు సొసైటీ చైర్మన్ ఎం మనోజ్ గౌడ్ ఏఎంసీ వైస్ చైర్మన్ ఎడుదొడ్ల జితేందర్ రెడ్డి మాజీ ఏఎంసీ డైరెక్టర్ యుగంధర్ రావులి మాజీ రైతుబంధు కోఆర్డినేటర్ లిచిన్నపాక శ్రీనివాస్‌లి పర్వతగిరి మాజీ ఎంపీటీసీ లిమాడుగుల రాజు మాజీ సర్పంచులు ఏర్పులముదు రుకోల్ల రాజు ఎస్టి సెల్ జాటోత్ బద్రు నాయక్ బానోత్ బాలు సోషల్ మీడియా చిన్నపెల్లి అజయ్‌లి తదితరులు ఉన్నారు.

## బాధితురాలికి పోగొట్టుకున్న ఫోన్ అందచేత



**కాళేశ్వరం , సెప్టెంబర్ 02 ,(జనంసాక్షి) :** మంచిర్యాలకు చెందిన బాధితు రాలు తన యొక్క ఒప్పో మొబైల్ ను భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం బస్టాండ్ ప్రాంగణంలో గత పది రోజుల క్రితం పోగొట్టుకోవడం జరిగింది. వెంటనే బాధితురాలు కాళేశ్వరం పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేయగా పోలీస్ సిబ్బ ంది ఫిర్యాదును తీసుకొని సిఈఐ ఆర్ పోర్టల్ ద్వారా ఐఎంఈ ఐ నెంబ ర్ను బ్లాక్ చేసారు. మంగళవారం నాడు బాధితురాలి ఫోన్ ను రికవరీ చేసి ఎస్సై జి.తమాషా రెడ్డి ,పోలీస్ సిబ్బంది బాధితురాలికి అప్పగించారు. ఈ సందర్భంగా బాధితురాలు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## యూరియా తరలించకుండా పోలీసుల తనిఖీలు



**కాళేశ్వరం , సెప్టెంబర్ 03,(జనంసాక్షి):** పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు యూరియాను తెలంగాణ రాష్ట్రం నుండి కాళేశ్వరం మీదుగా మహారాష్ట్రకు అక్రమంగా తరలించకుండా కాళేశ్వరం ఎస్ఐ జీ.తమాషా రెడ్డి మండల రెవెన్యూ సిబ్బందితో సంయుక్తంగా భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం లోని అంతర్రాష్ట్ర వంతెన వద్ద తనిఖీలు ప్రారంభించారు. ఎవరైనా యూరియాను తెలంగాణ రాష్ట్రం నుండి మహారాష్ట్రకు తరలించినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎస్సై తమాషా రెడ్డి తెలిపారు.

# అండగా ఉంటా.. ఆందోళన వద్దు



**ఖానాపూర్ సెప్టెంబర్ 02 (జనంసాక్షి) :** పట్టణంలోని రాజీవ్ కాలనీకి చెందిన నిరుపేద కుటుంబం ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ ను మంగళవారం క్యాంపు కార్యాలయంలో కలిసి మొరపెట్టుకున్నారు. స్పందించిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మీ కుటుంబానికి అండగా ఉంటాను.. మీరు ఆందోళన చెందవద్దు... అని భరోసా ఇచ్చారు. ఉండడానికి ఇల్లు లేదు అని మొరపెట్టుకోగా త్వరలోనే సమస్యను పరిష్కరిస్తానని ఖచ్చితమైన హామీ ఇవ్వడంతో నిరుపేద కుటుంబం ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.

# కాళేశ్వరంపై కాంగ్రెస్ చేస్తున్న

## విషప్రచారాన్ని నిరసన ర్యాలీ



**నేరడిగొండ సెప్టెంబర్2(జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం ప్రాజెక్టుపై చేస్తున్న విషప్రచారాన్ని మానుకోవాలని మండల కన్వీనర్ శివరెడ్డి మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్ అన్నారు. మంగళవారం రోజున బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ శివరెడ్డి ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ కార్యక్రమంలో కాళేశ్వరం అచ్చ హై కాంగ్రెస్ పార్టీ లుచ్చ హై..అంటూ నినాదంతో హోరెత్తించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కారేశ్వరం ప్రాజెక్టు పై విష ప్రచారం మానేసుకుని నిజాలు ఒప్పుకోవాలని అన్నారు.ఏదైతే జస్టిస్ ఘోష్ రిపోర్టు మొత్తం తప్పుల తడక ఉందని,నిజానికి కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ రాష్టనికి ఒక వర ప్రదాయిని అని అన్నారు. మా నాయకుడు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమం త్రి కేసీఆర్ మీదా కావాలెనే బురద జల్లడానికే అసెంబ్లీ పెట్టారు కానీ ప్రజలకు వరదల పట్ల ఈ ప్రభుత్వం ఏ మాత్రం బరోసా కల్పించలేదు.ముఖ్యంగా రైతులకు నాడు విత్తన కొరత తెచ్చింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వమే ఈ ఇప్పుడు రైతులకు యూరియా సరఫరా చేయలేక చేతులెత్తేసిన అసమర్థ ప్రభుత్వం అని ధ్వజమెత్తారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్ మాజీ జడ్పీటీసీ డాక్టర్ జహీర్ వైస్ ఎంపీపీ మహేందర్ రెడ్డి విడిసి అధ్యక్షులు రవీందర్ రెడ్డి నాయకులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ సేవలు చిరస్మరణీయం

- ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్



**ఖానాపూర్ సెప్టెంబర్ 02 (జనంసాక్షి):** దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సేవలు చిరస్మరణీయమైనవని ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ కొనియాడారు. మంగళవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో వైయస్సార్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రతి ఒక్కరి గుండెల్లో నిలిచిపోయారని, ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో వర్తింపజేసి ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరే విధంగా ప్రణాళికలు చేశారని కొనియాడారు. వైయస్సార్ అడుగుజాడల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ నడుస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు దొనికేని దయానంద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పడిగల భూషణ్, వైస్ చైర్మన్ అబ్దుల్ మజీద్, కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు నిమ్మల రమేష్, పిఎసి ఎస్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ లు అంకం రాజేందర్, రాజురా సత్యం, మాజీ వైస్ చైర్మన్ కావలి సంతోష్, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కడార్ల నరసయ్యతో పాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన

- స్తంభించిన రాకపోకలు
- పోలీసుల చొరవతో విరమణ



**ఖానాపూర్ సెప్టెంబర్ 02 (జనంసాక్షి):** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు మండల శాఖ అధ్యక్షుడు రాజ్ గంగన్న ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్టారు. మంగళవారం బాదనకుర్తి వంతెన పై సుమారు 200 పైగా కార్యకర్తలతో బైఠాయించారు. సుమారు 40 నిమిషాల పాటు జరిగిన ఈ రాస్తారోకోతో వాహనాలు పూర్తిగా ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు మాట్లాడారు. కాలేశ్వరం ప్రాజెక్టు నివేదికపై సిబిఐ దర్యాప్తును వ్యతిరేకిస్తున్నట్లు ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడతామని రైతులకు, ప్రజలకు ఉపయోగకరంగా ఉండే కాలేశ్వరం ప్రాజెక్టు పై అసత్య ఆరోపణలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని స్పష్టం చేశారు. కాగా సిఐ సిహెచ్.అజయ్ కుమార్ ఎస్సై రాహుల్ గైక్వాడ్ సిబ్బందితో కలిసి ఆందోళన విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గస్థాయి శ్రేణులు పాల్గొన్నారు.

# యూరియా కోసం ధర్నా

**చెన్నూర్, సెప్టెంబర్,2 (జనంసాక్షి):** పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు పేద రైతులు, మహిళా రైతులు యూరియా కోసం రోడ్డుపై బైఠాయించి ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అప్పో సప్పో చేసి పంటలు వేసి పండించుకొని బ్రతకడానికి ఈరోజు పంట దిగుబడి కోసం వాడే ఎరువులు సకాలంలో పంటలకు వేయలేని పరిస్థితి నెలకొన్నదని ఎరువుల దుకాణాల చుట్టూ, వ్యవసాయ అధికారుల కార్యాలయం చుట్టూ తిరిగిన యూరియా ఒక బస్తా కూడా దొరకడం లేదని దీనిపై మంత్రి వివేక్ వెంకటస్వామి వెంటనే స్పందించి నియోజకవర్గ రైతులకు సకాలంలో ఎరువులు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## బిసి బిల్లు ఆమోదంపై నిర్మల్లో కాంగ్రెస్ సంబరాలు



**నిర్మల్ బ్యూరో, సెప్టెంబర్01,(జనంసాక్షి):** అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదం చరిత్రాత్మక విజయమని డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి విశ్రాంతిభవనంలో సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. పంచాయతీరాజ్ చట్టసవరణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లులను శాసనసభ ఆమోదించడంపై హర్షం వ్యక్తం చేశారు. కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని నెరవేర్చే దిశగా అడుగులు వేస్తోందన్నారు. బీసీలకు న్యాయం చేసే దిశగా కాంగ్రెస్ ముందుకు వెళ్తుంటే బీఆర్ఎస్, బీజేపీ అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. అనంతరం సంబరాలు చేసుకున్నారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయం ఎదుట టపాసులు పేల్చి మిటాయిలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ్ భీమ్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంజుమాన్ ఆలీ, నాందేడపు చిన్నూ,రాష్ట్ర కార్యదర్శి ఎంబడి రాజేశ్వర్. అది,సుదర్శన్, పుదరి అరవింద్, పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై బీఆర్ఎస్

## నాయకుల రాస్తారోకో



**నల్లబెల్లి, సెప్టెంబర్ 02 (జనంసాక్షి):** కాలేశ్వరం ప్రాజెక్టు పై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలకు నిరసనగా మండలంలోని నల్లబెల్లి క్రాస్ 365 జాతీయ రహదారిపై బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం రాస్తారోకో నిర్వహించారు. దీంతో రోడ్డు ఇరువైపులా వాహనాలు నిలిచిపోయి ప్రయాణానికి ఆటంకం కలిగింది. ఘటన స్థలానికి పోలీసులు చేరుకుని నాయకులతో మాట్లాడి ధర్నాను విరమింప చేశారు. అనంతరం బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోత్ సారంగపాణి మాట్లాడుతూ బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు రాస్తారోకో నిర్వహించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఊడుగుల ప్రవీణ్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి కోటిలింగా చారి, క్లస్టర్ ఇన్చార్జులు గందె శ్రీనివాస్ గుప్తా, మామిండ్ల మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ నానబోయిన రాజారాం, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళను హత్య చేసి నీటి కుంటలో

## పడేసిన గుర్తుతెలియని దుండగులు



**మరిపెడ సెప్టెంబర్ 2 (జనంసాక్షి):** మరిపెడ మండలంలో పురుషోత్తమ గూడెం శివారు మహిళను గుర్తుతెలియని దుండగులు గొంతు కోసి హత్య చేసి నీటి కుంటలో పడేసిన సంఘటన వెలుగులోకి వచ్చింది వివరాల లోకి వెళ్తే మృతి చెందిన మహిళ ఉల్లే పల్లి గ్రామానికి చెందిన బంటు వెంకమ్మ భర్త లింగయ్య 45 గా స్థానికులు గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా ఘటన స్థలానికి చేరుకొని గుర్తించి కుటుంబ సభ్యులు బంటు వెంకమ్మ నే అని నిర్ధారించి వెంకమ్మ సోమవారం బ్యాం కు పని నిమిత్తం మరిపెడ మండల కేంద్రానికి వచ్చారని తర్వాత మళ్లీ ఇంటికి రాలేదని కుమారుడు కుటుంబ సభ్యులు రాత్రి మొత్తం గ్రామంలో వెతికామని కానీ ఎలాంటి సమాచారం లేకపోవడంతో ఉదయం మర్నాడు వెతుకుదామని అనుకునే లోపే ఇలా చూడాల్సి వస్తుందని అనుకోలేదని కుమారుడు బంటు నరేష్ విలపిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. వెంకట మ్మకు ఒక కుమార్తె కుమారుడు భర్త ఉన్నట్లు కుటుంబీకులు తెలిపారు. కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం సీఐ రాజకుమార్ గౌడ్ స్థానిక ఎస్సై బోలగాని సతీష్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

# పాఠశాల కి డిజిటల్ టీవీని బహుకరించిన పూర్వ విద్యార్థి

**మహబూబాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 02(జనంసాక్షి):** శివకోటి నర్సయ్య జ్ఞాపార్థం వారి కుమారుడు పాఠశాల పూర్వ విద్యార్థి శివకోటి వెంకటాచారి రామా సహాయం శ్రీధర్ రెడ్డి చొరవతో కొలిశెట్టి సత్యనారాయణ మరియు శ్రీధర్ రెడ్డి చేతుల మీదుగా ప్రాథమిక పాఠశాల కంబాలపల్లి ప్రధానోపాధ్యయులు గుగులోత్ లక్ష్మి కి డిజిటల్ టీవీ ని అందించడం జరిగినది. ఈ సందర్భంగా కంబాలపల్లి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ డోలి గిరిజ మాట్లాడుతూ పాఠశాలలో ఏఐ తరగతులకు మరియు డిజిటల్ తరగతుల బోధనకు ఉపయోగపడే స్మార్ట్ టీవీని బహుకరించడం ఆదర్శనీయం అని. ఇది పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని స్మార్ట్ టీవీ ద్వారా పిల్లలు ప్లే వే మెథడ్ విధానంలో పాఠ్యాంశాలను సులభంగా అర్థం చేసుకుంటూ నేర్చుకోగలరని ,డిజిటల్ తరగతుల ద్వారా పాఠ్యాంశాలను క్షుణ్ణంగా స్పష్టంగా అర్థం చేసుకోగలరని మరియు ప్రభుత్వము ప్రాథమిక పాఠశాలలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఏఐ తరగతులకు కూడా స్మార్ట్ టీవీ ఎంతో ఉపయోగపడుతుందని అన్ని తరగతులకు సంబంధించిన గణిత మరియు భాషా సామర్థ్యాలను సాధించగలరు. తరగతి సామర్థ్యాలను సంపూర్ణంగా సాధించగలరని అన్నారు . అంతేకాకుండా పరిసరాల విజ్ఞానముకు సంబంధించిన కీలక అంశాలను దృశ్య రూపంలో చూపించడం ద్వారా విద్యార్థులు సులభంగా పాఠ్యాంశాలను అర్థం చేసుకుంటారని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి మాట్లాడుతూ డిజిటల్ స్మార్ట్ టీవీ ని బహుకరించిన శివకోటి వెంకటాచారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తూ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కంబాలపల్లి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఉప్పలయ్య, వెంకటేశ్వర్లు ,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఆవునూరి రవి, సిహెచ్ శ్రీజ, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ అలివేలు, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# ఘనంగా వైస్సార్ వర్ధంతి వేడుకలు



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 2, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలోని వైస్సార్ చిత్రపటానికి పూలమాలలు నివాళులు అర్పించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైస్సార్ పేద ప్రజల దేవుడని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలతో రాష్ట్రాన్ని పరుగులు పెట్టించారని అన్నారు. పేద విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్ మెంట్, ఆరోగ్య శ్రీ, 108, 104, లాంటి పథకాలతో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోయారని అన్నారు. పేదల అభ్యున్నతి కోసం నిరంతరం తపించిన మహా నాయకుడని కొనియాడారు. ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు, కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు ముచ్చర్ల మల్లయ్య, పీసీసీ సభ్యుడు చిలుముల శంకర్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రొడ్డ శారద, మాజీ పట్టణాధ్యక్షుడు కంకటి శ్రీనివాస్, టీపీసీసీ మీడియా, కమ్యూనికేషన్ కో ఆర్డినేటర్ దేవసాని ఆనంద్, యువ నాయకురాలు ముత్తమళ్ళ కావ్యజ్యోతి, కాంగ్రెస్ పార్టీ అన్ని అనుబంధ సంఘాల సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గొప్ప ఆలోచనతో కట్టిన ప్రాజెక్టు కాళేశ్వరం

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 2, (జనంసాక్షి):** గొప్ప ఆలోచనతో కట్టిన ప్రాజెక్టు కాళేశ్వరం ప్రాజెక్టు అని బిఆర్ఎస్ నాయకులు అన్నారు. మంగళవారం బెల్లంపల్లి పట్టణంలో కాంటా చౌరస్తా వద్ద బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆదేశాల మేరకు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పంటలకు, ప్రజలకు సాగు, తాగు నీరు అందించే గొప్ప ఆలోచనతో కట్టిన ప్రాజెక్టు కాళేశ్వరం ప్రాజెక్టు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ విషయంలో అవకతవకలు జరిగాయి అని తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పై నిందలు వేస్తూ ఘోష్ కమిషన్ రిపోర్ట్ సిబిఐ కి అప్పగిస్తాం అని అసెంబ్లీలో రేవంత్ రెడ్డి తీవ్రంగా తప్పుపట్టారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఉన్న సమస్యలు నా తెలంగాణ రాష్ట్రంలో ఉండొద్దు అని గొప్ప అలోచన చేసిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. తెలంగాణ ఏర్పాటు కాగానే రైతులు సంతోషంగా ఉండాలి, పంటలు సంవృద్ధిగా పండాలని, తెలంగాణ ప్రాంతంలో ఉన్న ప్రజలకు తాగునీరు అందించాలనే ఉద్దేశ్యంతో నిర్మించ తలపెట్టిన ప్రాజెక్టు తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టు అన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా యావత్ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న సుమారు లక్ష ఎకరాలకు పైగా సాగునీరు అందించి రైతుల కష్టాలు దూరం చేసిన రైతుబంధవుడు కేసీఆర్ అని, నల్గొండ ఫ్లోరైడ్ బాధితులకు తాగు నీరు అందించి ఫ్లోరైడ్ సమస్యను దూరం చేసి తెలంగాణ రాష్టాన్ని సస్యశ్యామలం చేశారన్నారు. అలాంటి గొప్ప కాళేశ్వరం ప్రాజెక్టు మీద అవాకులు చెవాకులు, అబద్ద ప్రచారాలు చేస్తూ తెలంగాణ ప్రజలకు మాయ మాటలు చెప్తూ కేసీఆర్ ను, బిఆర్ఎస్ పార్టీని బద్నామ్ చేయాలని కుట్రలు చేయడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అబద్ధపు మాటలు, అసత్య ప్రచారాలు మానుకొని తెలంగాణ ప్రజలకు నీరు అందించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షుడు బడికల శ్రావణ్, బెల్లంపల్లి పట్టణ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, పట్టణ అధ్యక్షుడు నూనెటి సత్యనారాయణ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎరుకల సుందర్ రావు, పట్టణ ప్రధాన కార్యదర్శి రెవెల్లి విజయ్, బిఆర్ఎస్ యువ జన అధ్యక్షుడు సబ్బని అరుణ్, బిఆర్ఎస్వి పట్టణ అధ్యక్షుడు ఆడెపు అరుణ్ ప్రసాద్, మైనారిటీ అధ్యక్షుడు అలీ భాయ్, మాజీ కౌన్సిలర్లు లింగంపెల్లి రాములు, తల్లపెల్లి మల్లయ్య, బైరం రాజేందర్, బిఆర్ఎస్ నాయకులు వెంకటేష్, ప్రవీణ్ యాదవ్, మద్దెల గోపి, బిఆర్ఎస్వి నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు మురుకురి శ్రావణ్, డాగం చరణ్, నాగరాజు, అస్లాం భాయ్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# దెబ్బతిన్న పంటల సర్వే చేసిన అధికారులు



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 2, (జనంసాక్షి):** బెల్లంపల్లి మండలం చాకెపల్లి, చంద్రపల్లి గ్రామాలలో మంగళవారం మండల వ్యవసాయ అధికారి సుద్దాల ప్రేమ్ కుమార్, ఏఈఓ తిరుపతి, ఆకెనపల్లి, పాత బెల్లంపల్లి గ్రామాలలో ఏఈఓ శ్రీనివాస్ అధిక వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించి సర్వే చేశారు. గత వారం రోజులుగా కురిస్తున్న అధిక వర్షాల కారణంగా దెబ్బ తిన్న పత్తి, వరి పొలాలను సందర్శించారు. నష్టం శాతాన్ని అంచనా వేసి, నష్టపోయిన రైతుల వివరాలను ప్రభుత్వానికి నివేదిస్తామని అన్నారు. ఇంకా ఎవరికైనా పంటలు నష్టం జరిగి, సర్వే జరగక పోతే వెంటనే సంబంధిత ఏఈఓను గాని, తనను గాని ఫోన్ లో సంప్రదించి వివరాలు తెలపాలని ఏఓ ప్రేమ్ కుమార్ తెలిపారు.

# జర్నలిస్టు సుధాకర్ గౌడ్‌ను సన్మానించిన గౌడ సంఘం నేతలు



**భూపాలపల్లి సెప్టెంబర్ 2 (జనంసాక్షి):** సీనియర్ జర్నలిస్టు తడుక సుధాకర్ గౌడ్ ను తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో సంఘం నేతలు మంగళవారం ఘనంగా సన్మానించారు. తెలం గాణ గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడుగా, జయశంకర్ భూపాలపల్లి జిల్లా జనంసాక్షి బ్యూరో గా పనిచేస్తున్న తడక సుధాకర్ గౌడ్ ఇటీవల టీఎస్ జెయు రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా నియామకం అయ్యారు. కాగా సుధాకర్ గౌడ్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా నియామకం కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లాకేంద్రంలో తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ గౌడ్, మాజీ జడ్పిటిసి సభ్యులు కంకటి రాజవీరు గౌడ్ తో పాటు సంఘం సభ్యుల ఆధ్వర్యంలో సుధాకర్ కు శాలువాను కప్పి, పూలబోకే అందించి సన్మానం చేశారు. సుధాకర్ మరిన్ని పదవులు చేపట్టాల ని వారు ఆకాంక్షించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం జిల్లా నాయకులు పెరుమాండ్ల తిరుపతి గౌడ్, కోలా తిరుపతి గౌడ్, కె.వి అశోక్ గౌడ్, జక్క రమేష్ గౌడ్, ముత్యాల రాజబాబు గౌడ్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, గొడిశెల సునీల్ కుమార్ గౌడ్, జాన లక్ష్మణ్ గౌడ్, కునూరు భగత్ గౌడ్, శ్రీపతి శివగౌడ్, ప్రశాంత్ గౌడ్, పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ కిరణ్ ఖరే



**చిట్యాల సెప్టెంబర్ 2 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, డిఎస్పి సంపత్ రావు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ రికార్డులు, కేసుల రిజిస్టర్లు, ఎఫ్ఐఆర్ పుస్తకాలు, సీజ్ రికార్డులు, గస్తీ పుస్తకాలు, స్టేషన్ డైరీ ఇతర పత్రాలను పరిశీలించారు. కేసుల దర్యా ప్తు వేగంగా పారదర్శకంగా జరగాలని పలు సలహాలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్లో నిర్మించిన రిసెప్షన్ రూమ్ ను ప్రారంభించారు. వన మహోత్స వం కార్యక్రమం నిర్వహించి మొక్కలు నాటారు. అనంతరం ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ బాల్యవివాహాలు, సాంఘిక దురాచారాల కట్టడికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. లోన్ యాప్, సైబర్ మోసాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. ప్రజలు సులభంగా ఫిర్యాదులు నమోదు చేసుకునే విధంగా స్నేహపూర్వక వాతావరణంలో సేవలు సద్వినియోగం చేసుకో వాలన్నారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని, నాటిన మొక్కలను సంర క్షించడం కూడా బాధ్యతగా తీసుకోవాలని పలు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐ మల్లేష్ యాదవ్, ఎస్సై శ్రావణ్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్య మంత్రి చిత్ర పటానికి క్షీరాభిషేకం



**దస్తూరాబాద్,సెప్టెంబరు 2 (జనంసాక్షి):** స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన కులాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జూపల్లి కృష్ణారావు,ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ చిత్ర పటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాట్లాడుతూ బీసీలకు న్యాయం చేసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ రామడుగు శైలజ రమేష్ రావు,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండ నరేష్,తాజా మాజీ ఎంపీపీ సింగరి కిషన్,ఆత్మ కమిటీ డైరెక్టర్లు సురేందర్, ఆనంద్,రమేష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పుల్య నాయక్,పీఏసీఎస్ డైరెక్టర్ చుంచు వెంకన్న,సీనియర్ నాయకులు శివయ్య,పాల్గొన్నారు.

# విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలి

- ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి, సెప్టెంబర్ 02(జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలని అప్పుడే జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు,ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు కొత్తూరు ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 320 విద్యార్థులకు షూస్,టై,బెల్ట్,టీ షర్ట్ లను పంపిణీ చేసిన బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ద్వారా ఎంతో మంది పేద ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తున్నామని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తక్కువ కాకుండా ఉండాలని ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఇకముందు కూడా ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు చేస్తూనే ఉంటామని అన్నారు.పేదలకు ఎల్లప్పుడూ ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జెడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,రాష్ట్ర ఎస్టీ సెల్ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్,మాజీ వైస్ ఎంపీపీ ఎనగందుల యాకనారాయణ,మండల పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోత్ జాజు నాయక్ ,మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,లేతకుల సుధాకర్ రెడ్డి, పరుపాటి రవీందర్ రెడ్డి,చిన్నాల రాజబాబు,ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు ఎండీ యూసఫ్,కోలా సంపత్ మండల పార్టీ నాయకులు ఐత కుమార్ ,సురేందర్ రెడ్డి,సంకినేని ఎల్లస్వామి,చందు సతీష్,ఉబ్బని సింహాద్రి,చిలువేరు సాయి గౌడ్,ఉబ్బని మధు,జాటోత్ అనిల్,గారె నరేష్,ఐత యకుబ్,రమాకాంత్,గుండె రాకేష్, స్థానిక నాయకులు మాజీ సర్పంచ్ కందికట్ల స్వామి,పార్టీ ముఖ్య నాయకులు చిప్ప శ్రీనివాస్,పాలేపు శ్రీనివాస్ యూత్ నాయకులు పాల్గొన్నారు.

## తాడిచర్ల ఓపెన్ కాస్ట్ మైన్ కు వార్షిక సేఫ్టీ అవార్డు




**మల్హర్,సెప్టెంబర్ 02 (జనంసాక్షి):** సింగరేణి కాలరీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన 55 వ సేఫ్టీ పోటీల్లో తాడిచర్ల ఓపెన్ కాస్ట్ మైన్ ప్రతిష్టాకరమైన బెస్ట్ సేఫ్టీ ప్రాక్టీసెస్ ఇన్ ఓపెన్ కాస్ట్ మైన్స్ అవార్డు ను గెలుచుకొన్నది.31 ఆగస్టు 2025న మంచిర్యాలలో అత్యంత వైభవంగా నిర్వహించిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో ఈ అవార్డును డైరెక్టర్ జనరల్ అఫ్ మైన్స్ సేఫ్టీ ఉజ్వల్ తహ్, సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ చేతుల మీదుగా మైన్ ఏజెంట్ జీవ కుమార్, మేనేజర్ శ్రీనివాస్,మైన్ సేఫ్టీ ఆఫీసర్ కే సురేష్ బాబు , జెన్ కో ఎస్ ఈ శ్రీనివాస్, మైన్ ఇంజనీర్ రాజు వర్క్ మాన్ ఇన్స్పెక్టర్ సదానందం,రోడ్డ నరేష్ అందుకొన్నారు. ప్రాజెక్ట్ హెడ్ ప్రభాకర్ రెడ్డి ,జనరల్ మేనేజర్ కే ఎస్ ఎన్ మూర్తి, జెన్ కో జనరల్ మేనేజర్ మోహన్ రావ్, ఇంజనీర్ కిషన్,సర్వే ఆఫీసర్ రవీందర్ ,సరోత్తం, వెల్ఫేర్ ఆఫీసర్ రమేష్ బాబు,మైన్ కార్మికులకు,సూపర్ వైజర్ లకు ,అధికారులకు అభినందనలు తెలిపారు.

## నేరాల నియంత్రణలో జాగిలాల పాత్ర కీలకం

- కుశ్నపల్లి రేంజర్ దయాకర్



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 2, (జనంసాక్షి):** నేరాల నియంత్రణ జాగిలాలు కీలక పాత్ర పోషిస్తాయని కుశ్నపల్లి రేంజ్ అధికారి దయాకర్ అన్నారు. మంగళవారం కుశ్నపల్లి అటవీ రేంజ్ పరిధిలోని కుశ్నపల్లి, దుగ్నేపల్లి గ్రామాల్లోని ప్రజలకు అటవీ సంరక్షణ, వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన కల్పించారు. కుశ్నపల్లి, దుగ్నేపల్లి గ్రామాలలో కొంతమంది అనుమానిత అటవీ నేరస్థుల ఇళ్ళలో కవ్వాల్ అభయారణ్యంలోని జాగిలం (హంటర్) తో సోదాలు నిర్వహించారు. బెల్జియం జాతికి చెందిన ఈ జాగిలం అటవీ నేరం చేసిన నేరస్థుల చెమట, బట్టలు, అడుగు జాడలు, వస్తువుల ఆధారంగా నేరస్థుల జాడలను పసిగట్టగలదని ఆయన వివరించారు. ఈకార్యక్రమంలో కుశ్నపల్లి సెక్షన్ ఆఫీసర్ రాందాస్, బీటు అధికారులు శంకర్, మహేష్, డాగ్ స్క్వాడ్ సిబ్బంది అనిల్ కుమార్, వాచర్ తాజ్ పాల్గొన్నారు.

## కెసిఆర్ పై ఆరోపణలు తగదు



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 2, (జనంసాక్షి):** కెసిఆర్ పై తప్పుడు ఆరోపణలు చేయడం తగదని బిఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం నెన్నెల మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించి, విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. గత రెండు రోజులుగా జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో కాంగ్రెస్ నాయకులు కాళేశ్వరం ప్రాజెక్టుపై బురద చల్లే ఆరోపణలు చేస్తున్నారన్నారు. తప్పుడు నివేదికలు తయారు చేశారని ఆరోపించారు. పీసీ ఘోష్ ఇచ్చిన కమిషన్ నివేదిక సీబీఐకి అప్పగించారని అన్నారు. ఇలా తప్పుడు కేసు పెట్టి కేసిఆర్ ను బద్నామ్ చేసే రాజకీయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 హామీలు మరిచి పోయి బురద రాజకీయాలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రంలో నెన్నెల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పంజాల విద్యా సాగర్ గౌడ్, పాక్స్ చెర్మెన్ మేకల మల్లేష్, నాయకులు సింగతి రామచందర్, సంతోషం ప్రతాప్ రెడ్డి, ఎంపి ఇబ్రహీం, పురంశెట్టి తిరుపతి, బానోత్ గోపాల్, తొకల తిరుపతి, గొర్లపల్లి బాపు, బోయిని మల్లేష్, ఇందూరి రమేష్, మల్లేష్, తిరుపతి, ప్రవీణ్ యాదవ్, శంకర్, అంజన్న, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కుంభం రాఘవరెడ్డి



**మల్హర్, సెప్టెంబర్ 02(జనంసాక్షి):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మలహర్ రావు మండలంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్తలు నాయకులు, కష్టపడి పనిచేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కుంభం రాఘవరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన తాడిచర్ల లో మండల పార్టీ అధ్యక్షులు రాఘవరెడ్డి అధ్యక్షతన ముఖ్య కార్యకర్తలు నాయకులతో సమావేశం నిర్వహించారు. బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికార ంలోకి రావడం కోసం అమలు గాని హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిందని 6 గ్యారంటీలు ఎప్పుడు అమలు చేస్తారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, కేసీఆర్ సంక్షేమ పథకాలే ఇప్పటికీ ప్రజలకు అందుతున్నాయని, కొత్తగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందేమీ లేదని విమర్శిం చారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు జాగరి హరీష్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ చెప్యాల రామారావు, తాడిచెర్ల మాజీ ఎంపిటిసి రావుల కల్పన - మొగిలి, మాజీ కో ఆప్షన్ అయుబ్ ఖాన్,మాజీ ప్రజా ప్రతినిధులు,మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

## యూరియా అందించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

- తెలంగాణ ప్రజాఫ్రంట్
- జిల్లా ప్రధాన కార్యదర్శి దుబాసి పార్వతి



**మల్హర్, సెప్టెంబర్ 02(జనంసాక్షి):** రైతులకు యూరియా అందించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని తెలంగాణ ప్రజాఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుబాసి పార్వతి ఆరోపించారు. మంగళవారం కొయ్యూరు లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రైతులు యూరియా కోసం గంటల తరబడి లైన్లో నిలబడిన రైతులకు సరిపడా దొరకలేని పరిస్థితి నెలకొం దన్నారు. ఒక లారీ లోడ్ రావడానికి వారం పట్టిందని అయిన వచ్చిన లారీ యూరియా రైతులకు ఏమాత్రం సరిపోలేదన్నారు. ఒకటి రెండు బస్తాలతో సరిపె ట్టుకున్న దొరకని రైతులు నిరాశతో వెనుతిరిగి పోతున్నారని తెలిపారు. మళ్లీ లారీ వస్తుందని చిట్టీలు ఇచ్చిన ఈ లారీ రావడానికి వారం పడతదో, పది రోజు లు పడుతుందో అని రైతుల నిరాశ చెందుతున్నారని పేర్కొన్నారు. రైతులకు సరి పడా యూరియా అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పూర్తి స్థాయిలో యూరియా అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ పతనం ప్రారంభమైంది

- మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



**పరకాల, సెప్టెంబర్ 2 (జనంసాక్షి):** రాష్ట్రంలో కాంగ్రెస్ పతనం ప్రారంభమైందని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.మంగళవారం నియోజకవర్గంలోని దామెర మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పండుగ శ్రీనివాస్,పండుగ సమత (వార్డ్ మెంబర్), మోర్తాల బాబురావు,గోల్కొండ స్వామి,గోల్కొండ నరేష్ లతో పాటు మరికొంత మంది ఆ పార్టీకి రాజీనామా చేస్తూ పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.వారికి మాజీ ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానం పలికారు.అనంతరం చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందని అందుకే ఆ పార్టీ నుండి బిఆర్ఎస్ లో చేరుతున్నారన్నారు.వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలతో కాంగ్రెస్ పతనం ప్రారంభం అవుతుందన్నారు.ప్రజలంతా మళ్ళీ బిఆర్ఎస్‌కు మద్దతు తెలపడానికి సిద్ధంగా ఉన్నారని,వచ్చే ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గులాబి జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుండు రాము,మాజీ వైస్ ఎంపీపీ ఎండి జాకీర్ అలీ, మాజీ సర్పంచి పున్నం సంపత్,గ్రామ పార్టీ అధ్యక్షులు బోనగాని రాజు, కార్యదర్శి పంచగిరి రాజుకుమార్,నాయకులు పున్నం రమేష్,ఇటుకుల బాబు రావు ,ఇటుకల చిన్న రాజు,శ్రీధర్,గోల్కొండ సారంగం,మోర్తాల శ్రీను పాల్గొన్నారు.

## ప్రజలకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి



**నడికూడ, సెప్టెంబర్ 2 (జనంసాక్షి):** వర్షాకాలం సీజన్లో ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుం డా వైద్య సిబ్బంది వారికి అందుబాటులో ఉండాలని హనుమకొండ జిల్లా డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ విజయ్ కుమార్ అన్నా రు. మంగళవారం రోజున నడి కూడా మండలం రాయపర్తి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతి నెల మొదటి మంగళవారం నిర్వహించే ఆశా డే కార్యక్రమంలో భాగంగా రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య సిబ్బంది గ్రామాలలో గృహ సందర్శన చేసి జ్వరంతో బాధపడుతున్న వారిని గుర్తించి అక్కడే రాపిడ్ టెస్టులు చేసి చికిత్స అందించాలన్నారు. సీజనల్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా, డయేరియా వ్యాధులు ప్రబలకుండా సిబ్బంది అప్రమత్త ంగా ఉండాలన్నారు. సిబ్బంది విధిలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధి కారి డాక్టర్ దివ్య, ఏఎన్ఎంలు, సూపర్వైజర్లు, పాల్గొన్నారు.

# అంబేద్కర్ సంఘం నూతన కమిటీ ఎన్నిక



**మంగపేట సెప్టెంబర్ 02(జనంసాక్షి)**భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను, సిద్ధాంతాలను ముందుకు తీసుకువెళ్లే సంకల్పంతోనే అంబేద్కర్ సంఘం నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్ కార్యాలయంలో అంబేద్కర్ సంఘం మండల ప్రధాన కార్యదర్శి బసారికాని హరికృష్ణ అధ్యక్షతన సమావేశాన్ని ఏర్పాటు చేయగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య హాజరై నూతన మండల కమిటీని ప్రకటించారు. ఈ ఎన్నికలో అంబేద్కర్ సంఘం నూతన మండల అధ్యక్షుడిగా ఎంపెల్లి వీరస్వామి, ప్రధాన కార్యదర్శులుగా బోడ రామచంద్రం, రామ్టెంకి సందీప్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే ఈ సమావేశం సబ్ డివిజన్ నూతన కన్వీనర్, జిల్లా కన్వీనర్ లను ఎన్నుకోగా ములుగు జిల్లా సబ్ డివిజన్ కన్వీనర్లుగా బసారీకాని హరికృష్ణ, మోదుగ బాబు జిల్లా కన్వీనర్ గా ఎడ్ల నరేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులకు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య నియామక పత్రాలను అందజేశారు. జన్ను నరసయ్య అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో అన్ని గ్రామాల్లో అంబేద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను బలోపేతం ఉద్దేశంతోనే నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని ఆ దిశగా నూతన కమిటీ ఉత్సాహంతో పని చేస్తూ అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చాలని వారు నూతన కమిటీకి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో అతిధులుగా అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధికారం ప్రతినిధి తూముల సదానందం, రాష్ట్ర నాయకులు జంగిలి భాస్కర్, జిల్లా కన్వీనర్ కనకం దేవదాసు, మండల అంబేద్కర్ సంఘం వ్యవస్థాపకులు పగిడిపల్లి వెంకటేశ్వర్లు, ఎంపెల్లి సమ్మయ్య, గంగర్ల రాజారత్నం, పల్లికొండ యాదగిరి, అంబేద్కర్ విగ్రహం ధాత చెట్టుపెల్లి వెంకటేశ్వర్లు, ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ సభ్యులు జన్ను రవి, మురుకుట్ల నరేందర్, రాజు నాయక్ మాజీ సభ్యులు రాజమళ్ళ సుకుమార్ ముత్యాలు, కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షుడు జయరాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరంపై కాంగ్రెస్ కుట్రలను భగ్నం చేయాలి

### బిఆర్ఎస్ నిరసన



**వరంగల్ ప్రతినిధి సెప్టెంబర్ 2 (జనం సాక్షి):**కాళేశ్వరం పైన కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలకు నిరసనగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు నర్సంపేట నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశానుసారం దుగ్గొండి మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాజేశ్వర్ రావు మాట్లాడుతూ కాళేశ్వరం పైన కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలను బి ఆర్ ఎస్ శ్రేణులు భగ్నం చేసి పాలక ప్రభుత్వానికి కనువిప్పు కలిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీచైర్మన్ పొన్న మొగిలి క్లస్టర్ ఇంచార్జిలు మాజీ ఎంపీపీ కార్ల కోమల భద్రయ్య.ఎన్నారై రాజకుమార్ తోటకూరి రాజు మెరుగు రాంబాబు గ్రామ ఇన్చార్జిలు ఊరటి మహిపాల్ కొల్లూరి మోహన్రావు.గుండెకారి రంగారావు లాండ్ రమేష్ నల్లబెల్లి శోభన్ ముహూర్తాలరాజు. గుండెకారి రవికుమార్. మైనార్టీ సెల్ అధ్యక్షులు అక్బర్ బాషా గ్రామ అధ్యక్షులు కూసరాజు బోరాల లింగయ్య రాజీవ్ లింగయ్య నాగరాజు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు మరియుమాజీ ఉపసర్పంచ్ సుధాకర్ వెంకన్న టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.

## మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం


### సింగపురం ఇమ్మానియ్యేల్ రాజ్



**స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 02 ( జనం సాక్షి ) :**మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇన్చార్జి సింగపు రం ఇందిరా కుమారుడు, యువ నాయకుడు సింగపు రం ఇమ్మానీయేల్ రాజ్ అన్నారు.మంగళవారం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం స్టేషన్ ఘనపూర్ పట్టణ కేం ద్రంలో బైరపాక విన్సెంట్ ఎల్లయ్య, గట్టు సారంగపాణి ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందడం జరి గింది. విషయం తెలుసుకున్న నియోజకవర్గ ఇన్చార్జి సింగపురం ఇందిరా కుమారుడు, యువ నాయకుడు సింగపురం ఇమ్మానీయేల్ రాజ్ మంగళవారం రోజున మృతుల కుటుంబాలను పరామర్శించి, ఓదార్చారు. అధైర్యపడొద్దనీ అన్నివిధాలాఅండగా ఉంటమన్నారు. అనంతరం మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్లూరి మౌనిక , ఘనపూర్,నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రడపాక రాజ్ కుమార్, మండల ఎంపీటీసీల ఫోరం మాజీ మండలఅధ్యక్షుడు సింగపురం దయాకర్, మండల మహిళా అధ్యక్షురా లు చింత జ్యోష్న,మండల ప్రధాన కార్యదర్శి నారగోని పద్మ, సుమలత, తాటికొండ సంపత్ యాదవ్, ప్రతుష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో తుది ఓటర్ల జాబితా ప్రదర్శన

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 2 (జనం సాక్షి):** మండలంలోని 30 గ్రామాలలో తుది ఓటర్ల జాబితాను ప్రదర్శించినట్లు మండల పరిషత్ సూపరిండెంట్ ఆయేషా పర్వీన్ మంగళవారం తెలిపారు. గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద, మండల పరిషత్ కార్యాలయంలో తుది ఓటర్ల జాబితాలను నోటీసు బోర్డులపై అంటించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ నరేందర్, జూనియర్ అసిస్టెంట్ అనిల్ కుమార్, షాదాబ్, టైపిస్టు రజిత, గ్రామ పంచాయతీల కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర సంక్షేమ పథకాలు సర్వీసులను ఆన్లైన్ చేసే సదుపాయం కల్పించండి

**బచ్చన్నపేట సెప్టెంబర్ 2 ( జనం సాక్షి):** కామన్ సర్వీస్ సెంటర్లకు రాష్ట్ర సంక్షేమ పథకాల సర్వీసులను ఆన్లైన్ చేసే సదుపాయం సొసైటీ అధ్యక్షురాలు ఏ జ్యోతి అన్నారు. మంగళవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ సిఎస్సి లో గత తొమ్మిది పది సంవత్సరాలుగా గ్రామీణ స్థాయిలో ప్రజలందరికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు సంబంధించిన ఆన్లైన్ సేవలను అందించే సర్వీస్ లను అందజేయడం జరుగుతుందని తద్వారా స్వయం ఉపాధిని సైతం పొందడం జరుగుతుందన్నారు. స్టేట్ జనరల్ సెక్రెటరీ వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా సుమారుగా 13వేల సిఎస్సి సెంటర్లు (కామన్ సర్వీస్ సెంటర్ )లో డిజిటల్ సేవా సర్వీసులైన కేంద్ర ప్రభుత్వ రాష్ట్ర ప్రభుత్వ సేవ లను దించడం జరుగుతుంది కానీ పూర్తిస్థాయిలో రాష్ట్రానికి సంబంధించినటువంటి సంక్షేమ పథకాలు సంబంధించిన ఆన్లైన్ సర్వీసెస్ను మా యొక్క జిఎస్టి డిజిటల్ సేవకు రాష్ట్ర ప్రభుత్వం అందించాలని కోరారు. గతంలో సైతం సొసైటీ ద్వారా మన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి అయినా దుద్దిల శ్రీధర్ బాబు రిక్రియంటేషను అలాగే రేషన్ కార్డు సంబంధించినటువంటి సర్వీసును కామన్ సర్వీస్ సెంటర్ కి ఆన్లైన్ సర్వీస్ గురించి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పౌరస పౌరసరఫరాల శాఖ మంత్రిని రిప్రెంటేషన్ ఇవ్వడం జరిగిందనిశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సైతం రిప్రెంటేషన్ ఇచ్చామన్నారు. రేషన్ కార్డ్ సంబంధించిన సర్వీసులను కామన్ సర్వీస్ సెంటర్లకు ఇవ్వాలని అలాగే రాష్ట్రానికి సంబంధించిన సంక్షేమ పథకాలను పూర్తి సర్వీసులను మా కామన్ సర్వీస్ సెంటర్లకు ఇచ్చినట్లయితే గ్రామ స్థాయి క్షేత్రస్థాయి వరకు వెళ్లడం జరుగుతుంది ఆ సంబంధించిన పథకాల పైన ప్రజలందరికీ అవగాహనపరిచి వాటిని క్షేత్ర స్థాయి వరకు అమలుపరిచే విధంగా మా సిఎస్సి కామన్ సర్వీస్ సెంటర్ లో కృషి చేస్తాయని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వినాయక్,నాగరాజు, మరియు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీలు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు

## పేదల స్వంతింటి కళ సాకారం :కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం



**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 02 (జనంసాక్షి):** రాష్ట్రంలోని నిరుపేదలకు సొంతింటి కళను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర మైనింగ్, కార్మిక,ఉపాధి కల్పన శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్ల పట్టాలను స్థానిక సింగరేణి క్లబ్ లో లబ్ధిదారులకు మంగళవారం పంపిణీ చేశారు. ముందుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ చెన్నూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఆరు గ్యారంటీలను ప్రభుత్వం అమలు చేస్తుందని, ప్రభుత్వంపై బురదజల్లే పార్టీలకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. పేదలకు సన్న బియ్యం, ఉచిత బస్సు, కరెంట్, 500 రూపాయలకే గ్యాస్, కొత్త రేషన్ కార్డులు ప్రభుత్వం అందిస్తుందని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందన్నారు. కమిషన్ల కోసమే సరైన ప్రణాళిక లేకుండానే కాళేశ్వరం ప్రాజెక్ట్ ను గత బిఆర్ఎస్ ప్రభుత్వం కట్టిందని విమర్శించారు. వరదల వలన పంట నష్ట పోయిన రైతులందరికీ ప్రభుత్వం నుండి నష్ట పరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఇండ్ల పట్టాలు పొందిన లబ్ధిదారులకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కుమార్ దీపక్, ఆడిషన్ కలెక్టర్ చంద్రయ్య, తహసిల్దార్ పొనకంటి సతీష్ కుమార్, కమిషనర్ రాజు, ఆర్ అండ్ బి అధికారులు, మాజీ మున్సిపల్ చైర్మెన్ జంగం కళ, వైస్ చైర్మెన్ సాగర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రఘునాథ్ రెడ్డి, నాయకులు అబ్దుల్ అజీజ్, గోపు రాజం, మాజీ కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి




**వరంగల్ ఎంజీఎం, సెప్టెంబర్ 2(జనంసాక్షి):**జాతీయ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాలానుసారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వరంగల్- సెప్టెంబర్, 13వ తేదీ శనివారం రోజున జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహించతలపెట్టామని, జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ వరంగల్ వి.బి.నిర్మలా గీతాంబ తెలియజేశారు.ఈ సందర్భంగా న్యాయ సేవా సదనం బిల్డింగ్ లో రెండు వేర్వేరు సమావేశాలను నిర్వహించడం జరిగింది. మొదటగా వరంగల్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు, ఇన్సూరెన్స్ సంబంధ, చిట్ ఫండ్ కంపెనీ మరియు బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించారు.ఆ తర్వాత వరంగల్ జిల్లా వివిధ న్యాయమూర్తులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి గారు మాట్లాడుతూ " సెప్టెంబర్ 13, శనివారం రోజున నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ లో రాజీ పడదగు క్రిమినల్, సివిల్, వివాహ /కుటుంబ తగాదా కేసులు, మోటార్ వెహికల్ యాక్ట్, బ్యాంకు, చిట్ ఫండ్, ఎక్స్చేంజ్ కేసులు, ఎలక్ట్రిసిటీ సంబంధ కేసులను మరియు రాజీ పడదగు ఇతర కేసులు పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కనుక ఇన్సూరెన్స్ బ్యాంకు మరియు చిట్ ఫండ్ అధికారులు కోర్టులలో పెండింగ్ లలో ఉన్న తమ తమ కేసులను అధిక సంఖ్యలో పరిష్కరించుకొని లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని కోరారు.కోర్టులలో లేని కేసులను ప్రీ- లిటిగేషన్ ద్వారా న్యాయసేవాధికార సంస్థ లో పరిష్కరించుకోవాలని తెలిపారు. ప్రి-లిటిగేషన్ కేసుల విషయాలలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గారిని సంప్రదించాలని తెలిపారు. ఇన్సూరెన్స్, బ్యాంక్ మరియు చిట్ ఫండ్ కేసుల పరిష్కారం కొరకు ఏవైనా సలహాలు, సూచనలు అవసరమైనట్లయితే న్యాయసేవాధికార సంస్థ ను నేరుగా సంప్రదించి ఉచిత సలహాలు పొందవచ్చునని తెలిపారు. ఈ సందర్భంగా లోక్ అదాలత్ పట్ల వారి వారి సందేహాలను నివృత్తి చేయడం జరిగింది. ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకుని, ఎక్కువ కేసులు పరిష్కరించబడుటకు న్యాయవాదులు, చిట్ ఫండ్, బ్యాంకు ఇన్సూరెన్స్ అధికారులు సహకరించాలని ఈ సందర్భంగా తెలియజేశారు.కావున కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకునేలా సహకరించాలని కోరారు. జాతీయ లోక్ అదాలత్ లో అధిక కేసుల పరిష్కారానికి తేదీ:01.09.2025 నుండి ప్రి-లోక్ అదాలత్‌లి ను న్యాయ సేవాధికార సంస్థ, వరంగల్ ఆధ్వర్యంలో ప్రారంభించామని తెలిపారు. ఈ ప్రి-లోక్ అదాలత్ కక్షిదారుల కేసును ఇరుపక్షాల అంగీకారంతో రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవడానికి సులభతరం అవుతుందని భావిస్తున్నాము.ఈ కార్యక్రమంలో కో-ఆపరేటివ్ సొసైటీ ట్రిబ్యునల్ కోర్టు చైర్మన్-న్యాయమూర్తి నారాయణ బాబు, న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి యం.సాయికుమార్, వరంగల్ జిల్లా న్యాయమూర్తులు, వరంగల్ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు వలుస సుధీర్, బ్యాంకు, ఇన్సూరెన్స్, చిట్ ఫండ్ అధికారులు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# కాల్వ మరమ్మత్తుల ను ప్రారంభించిన

### భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్



**గణపురం, సెప్టెంబర్0 2 (జనం సాక్షి ):** మండల కేంద్రంలోని గణపసముద్రం పైడి కాలువ పూడిక తీత పనులను మంగళవారం రోజున భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ మాట్లాడుతూ ఘనప సముద్రం పైడికాల్వ క్రింద సుమారు వెయ్యి ఎకరాల భూమి సాగు అవుతున్నదని ఈ సందర్భంగా పైడి కాలువ పూడిక తీత పనులను ప్రారంభం చేయడం జరిగిందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్,కాంగ్రెస్ మండల అధికార ప్రతినిధి మామిండ్ల మల్లికార్జున్ గౌడ్,సిరిగినేని బాపు రావు, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఓరుగంటే కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకుడికి పరామర్శ

### బారాస ములుగు నియోజకవర్గం ఇంచార్జ్ బడే నాగజ్యోతి



**మంగపేట సెప్టెంబర్ 02 (జనంసాక్షి)**బారాస ములుగు నియోజకవర్గం ఇంచార్జ్ బడే నాగజ్యోతి మంగళవారం మండల పర్యటనలో భాగంగా మంగపేట గ్రామానికి చెందిన బారాస మండలశాఖ మైనార్టీ సీనియర్ నాయకులు అయూబ్ ను పరామర్శించారు. అయూబ్ ఇటీవలే గుండె నొప్పికి గురై (హార్ట్ స్టెంట్స్) చేయించుకోని హాస్పిటల్ నుండి డిశ్చార్జి అయి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయాన్ని తెలుసుకున్న బడే నాగజ్యోతి అయూబ్ ను పరామర్శించి వారి యోగక్షేమలను అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట బారాస మండలశాఖ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ, జిల్లా సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, జగదీష్ ఏటూరునాగారం మాజీ సర్పంచ్ ఈసం రాంమూర్తి, మండల ఆర్గనైజేషన్ సెక్రెటరీ చల్లగురుగుల తిరుపతి, మైనార్టీ సీనియర్ నాయకులు బుట్టో, మూగల రమేష్, సోషల్ మీడియా వారియర్స్ , బీసా సాంబయ్య, కొమరం సిద్దు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మంత్రులు ఏం మొఖం పెట్టుకొని మానుకోటకు వస్తున్నారు

### బిజేపి గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి రాంబాబు నాయక్



**మహబూబాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 2 (జనం సాక్షి):**మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో మంగళవారం బిజేపి మండల ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో బిజేపి గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి గుగులోత్ రాంబాబు నాయక్ మాట్లాడుతూ 2023 ఎన్నికలలో ఇచ్చిన 6 హామీలను అమలు చేయని కాంగ్రెస్ పార్టీ గిరిజన కులాల మధ్య చిచ్చుపెట్టి లంబాడిలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని చూస్తుందని గిరిజన లంబాడీలను మోసం చేయాలని చూస్తున్నారని ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీలో ఉన్న లంబాడీ ఎమ్మెల్యే లు రామ్ చంద్రు నాయక్ మురళి నాయక్ బలరాం నాయక్ లు వారి గొంతులను విప్పాలని లంబాడిలా మీద విషం గక్కుతున్న సోయం బాబురావు తెల్లం వెంకట్రాంలను కాంగ్రెస్ పార్టీ నుండి తొలిగించాలని డిమాండ్ చేయాలనీ అన్నారు. నేడు మహబూబాబాద్ జిల్లా పర్యటనకు వస్తున్న మంత్రులు అధికారంలో వచ్చిన తర్వాత మహబూబాబాద్ జిల్లా కు ఏంఅభివృద్ధి చేశారో సమాధానం ఇచ్చి రావాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు వి.మోతిలాల్ జిల్లా కౌన్సిల్ మెంబర్ మెరుగు మల్లయ్య గౌడ్ మాజీ మండల అధ్యక్షులు పిఏసిఎస్ డైరెక్టర్ గుండెబోయిన మల్లేష్ యాదవ్ మండల ప్రధాన కార్యదర్శి నల్గొండ అనిల్ సీనియర్ నాయకులు నాగరాజు కోరే అనిల్ శివరాత్రి రాజు దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# తండాలను గ్రామపంచాయతీలు చేసిన ఘనత కెసిఆర్

## మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య...

**పెద్దవంగర సెప్టెంబర్ 02(జనం సాక్షి )** రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ గెలుపు కొరకు కృషి చేయాలని మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అన్నారు. మంగళవారం మండలంలో ఎల్బీ తండ గ్రామంలో మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి.దయాకర్ రావు, ఆదేశాలమేరకు.ముఖ్య కార్యకర్తల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు ఈదురు. ఐలయ్య మాట్లాడుతూ.. తండాలను గ్రామ పంచాయతీలుగా చేసిన మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, అని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రోజు నుండి ఎగవేతలు షరతులు తప్ప వచ్చింది ఏమీలేదు అన్ని రంగాలలో విఫలం అయిందని ప్రజలు తగిన బుద్ధిచెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు.నేడు రైతులు యూరియా బస్తాలు దొరకక తిప్పలు పడుతుంటే పాలన గాలికి వదిలేసి ప్రభుత్వ మొద్దు నిద్ర ఉంది అని అన్నారు.రానున్న స్థానిక ఎన్నికల్లో మన పార్టీ విజయం దిశగా అందరు పని చేయాలి.ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ పాకనాటి సునీల్ రెడ్డి,శ్రీరాం.సుధీర్ వేముల రఘు,కొండపెల్లి విజయ్ పాల్ రెడ్డి, హరీష్,దుంపల వేణు,జటోతు శ్రీను, జటోతు పుల్ సింగ్, జటోతు రేద్య నాయక్, జటోత్ బాలు ప్రతాప్ చిరంజీవి,సురేష్,అంగోత్ శంకర్,మేలపాక అనీల్ తదితరులు పాల్గొన్నారు..





# ప్రభుత్వ వైఖరికి నిరసనగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో

**పాలకుర్తి, సెప్టెంబరు 02(జనంసాక్షి)** కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో అవినీతి జరిగిందని విచారణ కోసం సీబీఐకి అప్పగించడాన్ని నిరసిస్తూ మంగళవారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో చేశారు. గంట పాటు పాలకుర్తి, స్టేషన్ ఘన్పూర్ ప్రధాన రోడ్డుపై బైటాయించారు. దీంతో వాహనాల రాకపోకలు స్తంబించి పోయాయి. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, మాజీ జెడ్పిటిసి పుష్కారి శ్రీనివాసరావు లు మాట్లాడుతూ విచారణ పేరుతో కాళేశ్వరాన్ని ఎండబెట్టేందుకు ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి కుట్ర చేస్తున్నాడని అరోపించారు. కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ నీటిని ఆంధ్రకు తరలించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో నాయకులు. మాచెర్ల ఎల్లయ్య, పాపారావు. పోశల వెంకన్న, మాంకాళి శ్రీనివాస్, రాంరెడ్డి, సోంరెడ్డి ఉన్నారు.

# స్వర్గీయ వైఎస్ఆర్ సేవలు చిరస్మరణీయం

### జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి అజ్మీరా మాలు నాయక్

**గూడూరు,సెప్టెంబర్02(జనంసాక్షి):**దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి సేవలు చిరస్మరణీయమని మానుకోట జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అజ్మీరా మాలు నాయక్ అన్నారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం గుండెంగా గ్రామంలో మాలు నాయక్ ఆధ్వర్యంలో స్వర్గీయ వైఎస్ఆర్ 16 వర్ధంతి వేడుకల సందర్భంగా వైఎస్ఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించినారు.ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు డీలర్ భాస్కర్,కాసోజు సతీష్, బాదావత్ జోగ్య,తేజావత్ ఊమ్లా,బోడ అశోక్,అంగడి సతీష్,తేజావత్ సక్రు నాయక్, భూక్యా ఏపీ,బానోత్ రెడ్యానాయక్,బిక్షపతి,బిక్కు, మహిళలు పాల్గొన్నారు.

# అన్ని దానాల్లోకెల్లా అన్నదానం ఎంతో గొప్పది

- కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ఇమ్మానీయేల్ రాజ్

**స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 02 ( జనం సాక్షి ) :** అన్ని దానాల్లోకెల్లా అన్నదానం ఎంతో గొప్పదని కాంగ్రె స్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ సింగపురం ఇందిరా కుమారుడు కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సింగపు రం ఇమ్మానీయేల్ రాజ్ అన్నారు. మంగళవారం ధర్మ సాగర్ మండలం పెద్దపెండ్యల గ్రామంలో సహారా స్టార్ మేకర్స్ యూత్ కమిటీ ఏర్పాటు చేసిన వినాయక మండపంలో నిర్వహించిన పూజల్లో పాల్గొనీ, అనంత రం గణపతి ఉత్సవాల్లో అన్నదానం కార్యక్రమాన్ని



ప్రారంభించారు.గ్రామ ప్రజలతో, యువకులతో కలిసి గణపయ్య ప్రసాదాన్ని స్వీకరించారు. విఘ్నాలను తొలగించే ఆది దేవుడు గణపయ్య ఆశీస్సులు అందరి పై ఉండాలని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇన్చార్జి సింగపురం ఇందిరా తనయుడు యువ నాయకుడు సింగపురం ఇమ్మానీయేల్ రాజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్లూరి మౌనిక ,జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ జీడి కొర్నెల్, నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రడపాక రాజ్ కుమార్,మండల ఎంపీటీసీలఫోరం మాజీ అధ్యక్షుడు సింగపురం దయాకర్ , కాంగ్రెస్ మండల మహిళా అధ్యక్షురాలు చింత జ్యోష్న,మండల ప్రధాన కార్యదర్శి నారాగోని పద్మ, ధర్మసాగర్ మండల కో ఆర్డినేటర్ భిక్షపతి ,చీల్పూరు దేవస్థానం మాజీ డైరెక్టర్ వికాస్ రెడ్డి ,నాయకులు తాటికొండ సంపత్,సరిత,సుమలత, ప్రతిష్, ప్రశాంత్, సురేష్,కిషోర్,ప్రణయ్,వినయ్,నితీష్ పాల్గొన్నారు.

## ఘనంగా నిర్మల్ ప్రెస్ క్లబ్ గణపతి నిమజ్జన శోభాయాత్ర

**హాజరైన ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి**



**నిర్మల్ రూరల్, సెప్టెంబర్ 2 (జనంసాక్షి) :** జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి వినాయకునికి మంగళవారం ఘనంగా నిమజ్జన శోభాయాత్ర నిర్వహించారు. ఉదయం11 గంటలకు స్థానిక శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రెస్ క్లబ్ లోని వినాయకునికి పూజలు నిర్వహించి శోభాయాత్ర ప్రారంభించారు.ప్రెస్ క్లబ్ నుండి ప్రారంభమైన శోభ యాత్ర మున్సిపల్ కార్యాలయం,ప్రొఫెసర్ జయశంకర్ సర్కిల్ మీదుగా పాత బస్టాండ్,బుధవార్ పేట్,గాంధీ చౌక్,బంగాల్పేట్ మీదుగా కొనసాగింది.మహారాష్ట్రనుండి తీసుకొచ్చిన మరాఠీ సంప్రదాయ పద్ధతిలో ఢోల్ తాషా పథక్ వాయిద్యాలతో కన్నుల విందుగా సాగింది.పట్టణ,పరిసర ప్రాంత ప్రజలు పెద్ద ఎత్తున హాజరై నిమజ్జన శోభాయాత్రను తిలకించారు.సాంప్రదాయ పద్ధతిలో కొనసాగిన నిమజ్జన శోభాయాత్ర అంగరంగ వైభవంగా కొనసాగింది.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రావుల రామ్ నాథ్, అయ్యన్నగారి రాజేందర్, ముత్యం రెడ్డి,ముత్యం రెడ్డి,జిల్లాలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులందరూ పాల్గొన్నారు.

## కాళేశ్వరం పేరుతో కాంగ్రెస్ కుట్రలు

దాసరి రమేష్, మెరుగు సంతోష్, మసిపెద్ది సత్యనారాయణ రావు, భూక్య అమర్ సింగ్, మూదం సాగర్, వాంకుడోత్ రాందాసు, దూడబోయిన శ్రీనివాస్, ఇరుప విజయ, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ వెంటనే క్షమాపణలు చెప్పాలి

- బిజెపి నాయకులు రాజ్ కుమార్



**మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబర్ 2 (జనంసాక్షి) :** ప్రధాని తల్లి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాహుల్ గాంధీ వెంటనే క్షమాపణలు చెప్పాలని బిజెపి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. మంగళవారం నాడు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి గర్మిళ్ళ జోనల్ అధ్యక్షులు అమిరిశెట్టి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేయడం చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకుడు రాజ్ కుమార్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ బీహార్ లో ఎన్నికలలో భాగంగా ఓటు చోరీ సభలు పెడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తల్లి గారి పైన అనుచిత వాఖ్యలు చేసి ఒక ప్రధానమంత్రిని కించపరిచే విధంగా మాట్లాడడం సిగ్గుచేటు. మూడుసార్లు దేశ ప్రజలు నిన్ను తిరస్కరించిన నీకు సిగ్గు రావడం లేదు అని అన్నారు. ప్రపంచ దేశాలు భారత ప్రధాని అయిన నరేంద్ర మోడీ గారిని కీర్తిస్తుంటే నీవు జీర్ణించుకోలేని దద్దమ్మవి భవిష్యత్తులో దేశ ప్రజలు నీకు తగిన గుణపాఠం చెబుతారు ఇకనైనా నీ బుద్ధి మార్చుకో లేనిచో భారతీయ జనతా పార్టీ నిన్ను తరిమికొట్టే రోజులు దగ్గరనే ఉన్నయని అన్నారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ జోన్ అధ్యక్షులు కర్రె చక్రవర్తి, ప్రధాన కార్యదర్శి మేరడి కొండ శ్రీనివాస్, బింగి సత్యనారాయణ, రెడ్డి మల్ల అశోక్ మద్ది సుమన్, పచ్చ వెంకటేశ్వర్లు, చిరంజీవి, రాజబాబు, కుమార స్వామి, నరేందర్, సతీష్ సత్యనారాయణ, విష్ణు, సాయి మరియు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డులు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 2(జనం సాక్షి):** నూతన రేషన్ కార్డులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్, లింగాపురం గ్రామ మాజీ సర్పంచ్ తప్పెట రమేష్ అన్నారు. లింగాపురం గ్రామంలో రేషన్ కార్డు లబ్ధిదారులకు అందించారు.ముత్యాల సాంబయ్య రూ. 30 వేల 500, గోపతి స్వప్నకు రూ.16 వేల 500 సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణి చేశారు. లింగాపురం గ్రామంలో నూతనంగా 65 రేషన్ కార్డులు మంజూరయ్యాయని వాటిని లబ్ధిదారులకు పంపిణీ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు మచ్చిక కుమారస్వామి, మాజీ వైస్ ఎంపీపీ పురం రాంబాబు, మాజీ సొసైటీ వైస్ చైర్మన్ రాజబోయిన దూడయ్య, బొడ్డుపెల్లి రవి, అమిరెడ్డి జయకుమార్, బొంత రాజు, ఒరంగంటి కమలాకర్, నరిగే శ్రీనివాస్,గొట్టే శివకుమార్, చేలగోల దూడయ్య, రాజు, గొట్టే ఐలయ్య, పోతు శ్రీనివాస్, మూగల రాజకుమార్, తలబోయిన యాకయ్య, చిన్నాల రవి పంచాయతీ కార్యదర్శి అనిత, కారోబార్ లచ్చన్న పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో వినాయక నిమజ్జనం



**నిర్మల్ బ్యూరో, సెప్టెంబర్2(జనం సాక్షి) :** జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో మంగళవారం సాయంత్రం వినాయక నిమజ్జన పూజా కార్యక్రమం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ వేదమంత్రాల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, వినాయకుడి ఆశీస్సులతో ప్రజల జీవితాల్లో శాంతి, ఐశ్వర్యం నెలకొని, సమాజం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా విగ్రహదాత,లడ్డూ వేలంలో గెలుచుకున్న వారికి కలెక్టర్ సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. భక్తిశ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమం పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఊరేగింపుగా తీసుకెళ్లి,వినాయక్ సాగర్ (బంగల్ పేట్)చెరువులో గణనాథుని నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సకాలంలో ప్రమోషన్లు అందజేయడానికి కృషి

- అసిస్టెంట్ సూపరిండెంట్ మల్లేపల్లి రవి సేవలు అమోఘం
- సన్మానించిన ఏరియా జిఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి



**భూపాలపల్లి, సెప్టెంబర్ 2 (జనం సాక్షి):** అర్హత కలిగిన ఉద్యోగులందరికీ సకాలంలో ప్రమోషన్ ఉత్తర్వులు భూపాలపల్లి ఏరియా సింగరేణిలో ఎప్పటికప్పుడు ప్రమోషన్ల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా భూపాలపల్లి ఏరియాలో అర్హత కలిగిన ఉద్యోగులందరికి సకాలం లో ప్రమోషన్ ఉత్తర్వులు అందిస్తున్నాం. ఈ సంవత్సరం జనవరి 1 న ఇవ్వవలిసిన సర్వీస్ లింకుడ్ ప్రమోషన్లు 308 మంది ఉద్యోగులకు ఆదే రోజు అన్నీ గనులు డిపార్ట్మెంట్లలో అందజేశాం. మార్చి 1 న ఇవ్వవలిసిన క్యాడర్ బెసేడ్ ప్రోమోషన్లు అర్హత కల 72 ఉద్యోగులకు ఇచ్చాం. సెప్టెంబర్ 1 న ఇవ్వవలిసిన క్యాడర్ స్కీమ్ ప్రమోషన్లను అర్హత కలిగిన 42 ఉద్యోగులకు అన్నీ గనులకు డిపార్ట్మెంట్లకు పంపించి వారికి ప్రమోషన్ ఉత్తర్వులు అందజేశాం. అదేవిధంగా 2024-25 సంవత్సరానికి గాను టైమ్ రేటెడ్ వేకెన్సీస్ ద్వారా 366 మంది ఉద్యోగులకు ప్రమోషన్లు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సకాలంలో ప్రమోషన్ ఉత్తర్వులు అందేలా కృషి చేస్తున్న పర్సనల్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ మల్లేపల్లి రవి ని జనరల్ మేనేజర్ ఏ. రాజేశ్వర రెడ్డి , పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు సిబ్బంది సమక్షంలో ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యోగులు కానీ మాజీ ఉద్యోగులు కానీ వారి సమస్యలు ఏవైనా కార్యాలయానికి వస్తే సత్వరమే స్పందించాలని, కార్యాలయంలో ఏ ధరఖాస్తు పెండింగ్ లేకుండా చూడాలని అధికారులను సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, డి వై పి ఎం లు గుండు రాజు, కొండి క్రాంతికుమార్, అస్సిస్టెంట్ సూపరింటెండెంట్ దాసారపు సంజీవ రావు, క్లారికల్ స్టాఫ్, ప్రణయ్ సాగర్, సురేష్, , ప్రతిభ,దివ్య, ప్రనూష, పర్సనల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాళేశ్వర ఆలయంలో నేడు గణపతి హోమం

**ఆదివారం ఆలయం మూసివేత**



**కాళేశ్వరం, సెప్టెంబర్ 03 (జనంసాక్షి) :** భూపాలపల్లి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానంలో బుధవారం ఉదయం 11 గంటలకు గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రత్యేక లక్ష్మీ గణపతి హోమం నిర్వహించబడునని ఆలయ ఈవో మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 1 గంటలకు అన్న సమారాధన జరుపబడును అని ఆయన తెలిపారు. భక్తులు మరియు గ్రామస్తులు అందరు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాల్సిందిగా ఆయన కోరారు. ఈ హోమంలో పాల్గొన దలచిన భక్తులు దేవస్థానం కౌంటర్లో 1116/- రూపాయలు చెల్లించి ఈ హవనంలో పాల్గొనే అవకాశాన్ని పొందగలరని ఆయన తెలిపారు. అలాగే సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా సెప్టెంబర్ 7 ఆదివారం ఉదయం 12 గంటలకు ద్వారబంధనం చేసి తిరిగి సెప్టెంబర్ 8 సోమవారం రోజున సంప్రోక్షణాది పూజ కార్యక్రమాల అనంతరం ఉదయం 07.30 గంటలకు భక్తులకు దర్శనానికి అనుమతించడం జరుగుతుంది అని ఆలయ ఈ వో మహేష్ తెలిపారు.

## మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన

**జెండర్ స్పెషలిస్ట్ హర్షిత..**

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 2(జనం సాక్షి):** మహిళ శిశు సంక్షేమ శాఖ జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో పది రోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో భాగంగా చెన్నారావుపేట మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలకు మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జెండర్ స్పెషలిస్ట్ హర్షిత పాల్గొని మాట్లాడారు. టోల్ ఫ్రీ నెంబర్స్ 1098, 181, 14567 గురించి, పిసిపి ఎన్డిటి ఆక్ట్ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ డిపార్ట్మెంట్ సూపర్వైజర్ ప్రేమలత, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, పాల్గొన్నారు.

## కస్తూర్బాను ఆకస్మిక తనిఖీ చేసిన వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 2(జనం సాక్షి):** మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలను వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి మంగళవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటగది, స్టోర్ రూమ్ లను పరిశీలించారు. ప్రతిరోజు విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. విద్యార్థులకు కొద్దిసేపు మాట్లాడారు. అదేవిధంగా చెన్నారావుపేట తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూభారతి దరఖాస్తులను పరిశీలించారు. ఆమె వెంట చెన్నారావుపేట తహసిల్దార్ దిలావర్ మహమ్మద్ అబిద్ అలీ, మండల గిర్దావర్ మహమ్మద్ రషీద్, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ సేవలు మరువలేనివి


స్టేషన్‌ఘన్‌పూర్‌లో..


చెన్నారావుపేటలో..

స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 02 ( జనం సాక్షి ) : వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ కొలిపాక సతీష్ అన్నా రు. మంగళవారం స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా నివాళులుఅర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో సోషల్ మీడియా నియోజకవర్గ ఇంచార్జీ మామిడ్ల శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ జానీ,ఎస్ సి సెల్ మండల అధ్యక్షుడు రాజు,ఎస్టీ సెల్ జిల్లానాయకుడు అరుణ్, సురేందర్,చట్ల రామ్ క న్నా,జంపాల శ్రీకాంత్,ప్రసాద్ తదితరులుపాల్గొన్నారు.

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 2(జనం సాక్షి):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి వేడుకలను మండలంలోని పాపయ్యపేట గ్రామంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కంచ ప్రభాకర్, సొసైటీ డైరెక్టర్ మజ్జిగ రాంబాబులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అమృతండా అధ్యక్షులు నరసింహ, సీనియర్ నాయకులు మండల రవి, ఉప్పరి కొమురయ్య, మాజీ వార్డ్ మెంబర్ కన్నం వెంకన్న, డాక్టర్ కత్తి స్వామి, అబ్బదాసి సదాకర్, యూత్ నాయకులు సునీల్, సాయి, వినోద్, బుడిగె వెంకన్న, కోరె అశోక్, కంచ కుమారస్వామి, ఇందిరమ్మ కమిటీ మెంబర్ కన్నం కుమార్, దన్ సింగ్, బుడిగే నాగులు, నూకల సాంబరాజు, తదితరులు పాల్గొన్నారు.


పెద్దవంగరలో

**పెద్దవంగర సెప్టెంబర్ 02(జనం సాక్షి) :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు మంగళవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, ఆధ్వర్యంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి, వర్ధంతి వేడుకలు నిర్వహించారు.అయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పన్నీరు వేణు, ఏ ఏం సి డైరెక్టర్ ముత్యాల పూర్ణచందర్,మండల బీసీ సెల్అధ్యక్షులు దాసరి శ్రీనివాస్,మండల ప్రధాన కార్యదర్శి పొడిశెట్టి సైదులు,సంకేపల్లి రవీందర్ రెడ్డి, ముత్తినేని శ్రీనివాస్, బోనగిరి లింగమూర్తి, ఎదునూరి రాములు, యూత్ నాయకులు ఆవుల మహేష్,బానోత్ రామ్ చరణ్,కూకట్ల మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


భీమదేవరపల్లిలో..

**భీమదేవరపల్లి సెప్టెంబర్:02(జనం సాక్షి) :** ప్రజల సంక్షేమం ప్రగతి కోసం కృషి చేసిన నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ కొలుగూరి రాజు అన్నారు. భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లో అంబేద్కర్ కూడలి వద్ద దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డా,వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి వర్ధంతి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిట్టెంపెల్లి ఐలయ్య,బొజ్జపురి అశోక్ ముఖర్జీ,ఎదుల పురం తిరుపతి, ఆదరి రవీందర్,గజ్జల సురేష్,మాడుగుల సంపత్ కుమార్,గుడి కందుల రాజు, మురళి,పూర్ణం ,మీసం మహేష్ రంగు మణిదీప్,రంజిత్, శంకర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


గూడురులో..

**మహబూబాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 2 (జనం సాక్షి):** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం లోని గుండెంగా గ్రామంలో దివంగతనేత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16 వర్ధంతి సందర్భంగా పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి అజ్మీరా మాలు నాయక్ రాష్ట్ర ప్రజలను రాజును చేసిన ఘనత వైఎస్ఆర్ ది అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు డీలర్ భాస్కర్ కాసోజు సతీష్ బాదావత్ జోగ్య తేజావత్ ఊమ్లా బోడ అశోక్ అంగడి సతీష్ తేజావత్ సక్రు నాయక్ భూక్యా ఏపీ బానోత్ రెడ్యానాయక్ బిక్షపతి బిక్కు తదితరు పాల్గొన్నారు.



## విద్యార్థులకు 'బండి' సైకిల్ కానుక

**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 02(జనం సాక్షి) :** భారతీయ జనతా పార్టీ భీమదేవరపల్లి మండల పార్టీ అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో కొత్తకొండ, మల్లారం గ్రామాలలో సైకిళ్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది.కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని మోడీ గిఫ్ట్ గా విద్యార్థులకు సైకిళు అందజేశారు.మండల ఎంఈఓ సునీత రాణి,పాఠశాల ప్రధానోపాధ్యాయుల పర్యవేక్షణలో ఈ పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ప్రధాని నరేంద్ర మోడీ దేశ అభివృద్ధి కోసం తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజల జీవితాలను మార్చుతున్నాయని,ఆయన సేవలు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.అలాగే,బండి సంజయ్ ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి కృషి చేస్తున్నారని ప్రశంసించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి, భవిష్యత్తులో సంజయ్ గర్వపడేలా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ పైడిపల్లి పృథ్వీరాజ్, మండల నాయకులు శక్తి కేంద్రం ఇంచార్జ్ దొంగల వేణు,పెద్ది శివ, కాలేరు వికాస్,దొంగల రాన ప్రతాప్,బుజ్జపురి పృథ్వీరాజ్,మహిళా నాయకురాలు అంబీర్ కవిత,సిద్ధమల్ల రమేష్, కంకల సదానందం, పునపర్తి రమేష్, పయ్యావుల రాజు,రెడ్డి సమ్మయ్య,సాయి వంశీ, మరుపాక వివేక్, గుమోలాపురం మహేష్,శ్రీనివాస్,కోల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఉపయోగంలేని భూ భారతి

**బారాస యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి**

**బాడిషా నాగ రమేష్**



**మంగపేట సెప్టెంబర్ 02 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో భూ భారతి ఉందని, ధరణి తో ఎటువంటి ఉపయోగం లేదని బంగాళాఖతంలో వేయాలని అన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ఉన్న భూభారతితో రైతులకు ఏమి ప్రయోజనం చేకురుతుందో చెప్పాలని భారాస యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాడిశ నాగ రమేష్ ఆరోపించారు. మంగళవారం మండలంలోని రాజుపేట వద్ద భారాస పార్టీ మండల ఉపాధ్యక్షులు యడ్లపల్లి నరసింహరావు అధ్యక్షతన బారాస నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బారాస జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బాడిషా నాగ రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బారాస ప్రభుత్వం రైతుల కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ తో రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరిందని అది నేర్చుకోలేని కాంగ్రెస్ ప్రభుత్వం ధరణి పోర్టల్ ను బంగాళాఖాతంలో తొక్కలని ప్రగల్బాలు పలికి ధరణి స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకు వచ్చిన భూ భారతితో రైతులకు ఒరిగింది ఏమీ లేదని, ధరణిలోనే ఎన్నో భూ సమస్యలకు పరిష్కారం లభించిందని కొత్తగా వచ్చిన భూ భారతితో భూమీ సమస్యలు తిరక పోగ మరెన్నో కొత్త సమస్యలు ఉత్పన్నమై రైతులు నానా రకాల ఇబ్బందులకు గురవుతున్నారని వారు ఆరోపించారు. అలాగే రాష్ట్రంలో ఎక్కడ చూసినా యూరియా దొరకక రైతులు నానా ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం పట్టించుకోకుండా చోద్యం చూస్తుందని కాంగ్రెస్ పార్టీ అమలు కానీ హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేస్తుందని మండిపడ్డారు. ఈ సమావేశంలో బారాస జిల్లా మహిళా నాయకురాలు కొమరం ధనలక్ష్మి, జిల్లా జీవవైవిద్య డైరెక్టర్ కర్రీ శ్యాం బాబు, మండల ప్రధాన కార్యదర్శి రాజు యాదవ్, తెలంగాణ ఉద్యమ కారుడు మల్లికంటి శంకర్, ఎస్డి హుస్సేన్, గ్రామ అధ్యక్షులు చదలవాడ సాంబశివరావు విశ్వ పాల్గొన్నారు.

## నిషేధిత పొగాకు ప్యాకెట్లు పట్టివేత

**భీమదేవరపల్లి సెప్టెంబర్ 2(జనం సాక్షి) :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కేంద్రంలోని క్రాస్ రోడ్ వద్ద మంగళవారం నాడు నిషేధిత పొగాకు ప్యాకెట్లను అక్రమంగా తరలిస్తున్న వ్యక్తిని ముల్కనూర్ పోలీసులు పట్టుకున్నారు. ముల్కనూర్ ఎస్సై రాజు తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి.ఓ వ్యక్తి చేతిలో బ్యాగ్ పట్టుకొని అ న ు మా నా స్ప ద ం గా తిరుగుతుండటంతో తనిఖీ చేయగా, దానిలో సుమారు ?7,500 విలువైన నిషేధిత పొగాకు పొట్లాలు లభ్యమయ్యాయి. తక్షణమే అతడిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. నిందితుడు కరీంనగర్ జిల్లా,చొప్పదండి మండలం, గుమలాపూర్ గ్రామానికి చెందిన రాయవేణి మల్లయ్యగా గుర్తించారు. నిందితునిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై రాజు మాట్లాడుతూ ప్రభుత్వం నిషేధించిన పొగాకు ఉత్పత్తులను ఎవరైనా విక్రయించినా,సరఫరా చేసినా కఠిన చర్యలు తప్పవు.ప్రజలు కూడా ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఇలాంటి హానికరమైన పదార్థాల వినియోగాన్ని మానుకోవాలి అని హెచ్చరించారు.ఇందులో హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వరరావు,శంకర్, కానిస్టేబుల్ శోభన్ బాబు,ఉన్నారు.




## విద్యా ద్రోహులు శ్రీధర్ బాబు, పుట్ట మధు

**బీజేపీ మండల అధ్యక్షులు మేడిపల్లి పూర్ణ చందర్**

**మహా ముత్తారం సెప్టెంబర్ 2 (జనం సాక్షి) :** బిజెపి వ్యవస్థ దస్ట్ పట్టిస్తున్నారని ధర్నా నిర్వహించారు. మంగళవారం మండలంలోని దోబ్బలపాడు మోడల్ స్కూల్ వద్ద బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు మేడిపల్లి పూర్ణ చందర్ ఆధ్వర్యంలో మహాముత్తారం విద్య వ్యవస్థ పై దొబ్బల్ పాడ్ మోడల్ స్కూల్ ఎదురుగా కాటారం ,మేడారం ప్రధాన రహదారి పై బీజేపీ పార్టీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పూర్ణ చందర్ మాట్లాడుతూ 10 సంవత్సరాలుగా బి ఆర్ ఎస్సరిపాలన చేసారు అందులో ఇక్కడ ఉన్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ బహుజన బిడ్డ అని చెప్తూ, బహుజన వాదం అని ఓట్ల కోసమే కానీ మహాముత్తారం మండలం బహుజన విద్యార్థుల కష్టాలు పట్టించుకోలేదు అని అన్నారు. విద్య వ్యవస్థ ఇంత దారుణంగా ఉన్న మహనీయుల ఫోటోలకు పూలమాలలు వేయడం ఇక్కడ బహుజన విద్య వ్యవస్థ లో తట్టెడు మట్టి కూడా ఎత్తలేదు అని అన్నారు. అలాగే 60 సంవత్సరాలనుండి కాంగ్రెస్ పార్టీ పరిపాలన చేస్తూ దుద్దిల్లా కుటుంబం మహాముత్తారం మండలం ని 40 సంవత్సరాలకు పైగా పరిపాలన చేసిన మా విద్య వ్యవస్థ ఎక్కడ ఏసిన గొంగళి అక్కడే ఉన్నట్టు ఉందని అన్నారు. శ్రీధర్ బాబు 3 సార్లు మంత్రిగా మహాముత్తారం మండలంలో బీసీ హాస్టల్ స్వంత భవనం లేకపోవడం సిగ్గు చేటు అన్నారు. రాష్ట్రము లో జూనియర్ కళాశాల మరియు మోడల్ స్కూల్ లో బాలికల వసతి గృహం లేని మండలం మాదే అవడం మా దురదృష్టం అన్నారు. శ్రీధర్ బాబు 6 వ సారి గెలిచినా 3వ సారి మంత్రి అయినా మా విద్య వ్యవస్థ ఇలా ఉంటటం ఏమి న్యాయం అన్నారు.